LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com

జమీన్ రైతు

D.R. UTTHAMA ★★★ HOTEL
డి.ఆర్. ఉత్తమలో
విందుల పసందు
♦ వెజిటేరియన్ భోజనం Rs. 59/-
♦ నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
♦ ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టాక్స్‌లతో కలిపి).
Signature Club Members only avail 20% Discount.
Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 73 | సంచిక : 12 | 22.3.2002 | శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.3.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

హైకోర్టు ప్రశ్నలతో ప్రభుత్వప్రతిష్ఠ గంగపాలు!

వర్తమాన సినీనటి ప్రత్యూష మరణం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠకు పరీక్షగా మారిపోయింది. సాధారణ ప్రేమ విఫలం కథ అల్లి దీనికి ముగింపు పలకాలని, ఇందులో పాత్రధారులకు రక్షణ కల్పించాలని పోలీసులు చేసిన చిరు ప్రయత్నం వికటించి ప్రభుత్వం మెడకు చుట్టుకున్నది.

గత రెండు వారాలలో ఈ కేసు తిరిగిన మలుపులు సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తలపింప చేస్తున్నాయి. ప్రత్యూషతో పాటు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఆమె ప్రియుడు సిద్ధార్థ రెడ్డిని రక్షించడానికి పోలీసులు, కేర్ ఆస్పత్రి డాక్టర్లు చేసిన ప్రయత్నాలే దీనికి ఇంతటి ప్రాధాన్యత సంతరించి పెట్టడం విచిత్రం.

ప్రత్యూష కేసులో ప్రతిమలుపు ప్రజలలో ఆసక్తి రగిలిస్తున్నది!

అసెంబ్లీలో గొడవ తర్వాత ఈ కథ కంచికి చేరి పోయిందనే భావించారు అందరు. కేసు దర్యాప్తు సిబిసిఐడి చేపట్టడంతోనే అది రూఢీ అయ్యింది కూడా. అయితే ఆ దశలో హైకోర్టు రంగ ప్రవేశం చేయడంతో మొత్తం కథ తిరగబడింది. ప్రత్యూష తల్లి తరఫున ఒకటి, హైకోర్టు న్యాయవాదుల తరఫున మరొకటిగా దాఖలైన కేసులను పరిశీలించే సమయంలో కేసును కప్పి పెట్టడానికి పోలీసులు, ఆస్పత్రి డాక్టర్లు కల్సి చేసిన ప్రయత్నాలు కళ్లకు కట్టినట్లు కన్పించడంతో న్యాయమూర్తులు దీనికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి మరీ విచారణ చేపట్టారు. ఆ దెబ్బతో కలుగులోని ఎలుకలన్నీ ఒకటొకటిగా బయటకు వస్తున్నాయి.

తొలి దొంగ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తేలిపోయింది. ఈ కేసు దర్యాప్తు బాధ్యత సిబిఐ అధికారులకు అప్పచెప్తున్నామని అసెంబ్లీలో ప్రకటించింది ప్రభుత్వం. కాని తీరా విచారిస్తే అది వట్టి అబద్ధమని రుజువయ్యింది. సిబిఐ దర్యాప్తు జరగాలంటే ఆ మేరకు విజ్ఞప్తి చేస్తూ ఒక జిఓ విడుదల చేయాలి; కేంద్రానికి ప్రభుత్వం తరఫున ప్రత్యేక విన్నపం పంపాలి. అసెంబ్లీలో ప్రకటన తప్ప ఇవేవీ చేయలేదు రాష్ట్ర ప్రభుత్వం. హైకోర్టు న్యాయమూర్తులు గట్టిగా నిలదీసి అడిగేసరికి అధికారులు నీళ్లు నమిలారు. పరువు పోతుందని భయపడిన ముఖ్యమంత్రి అప్పటికప్పుడు కేంద్ర హోం మంత్రికి ఒక లేఖ వ్రాసి, ఫ్యాక్స్‌లో ఢిల్లీకి పంపి, తమ ఎమ్పీల చేత స్వయంగా అందజేశారు. కాని ఇటువంటి ఉత్తుత్తి జాబుల వల్ల ప్రయోజనం లేదు. నిజంగా సిబిఐ దర్యాప్తు జరగాలంటే జిఓ విడుదల చేయాలి.

ప్రభుత్వం ఇట్లా దాగుడు మూతలాడే కొద్దీ దీనిపై ప్రజలలో ఆసక్తి పెరిగి పోతున్నది. విచారణ సమయంలో హైకోర్టు న్యాయమూర్తులు వేస్తున్న ఒక్కొక్క ప్రశ్నకు, చేస్తున్న వ్యాఖ్యానాలకు అధికారులకు గింగిరాలు తిరిగి పోతున్నాయి. ప్రత్యూష ఒక రాత్రి అంతా బ్రతికి వున్నప్పుడు, గది బయట వున్న ఆమె తల్లిని ఎందుకు లోపలకు అనుమతించలేదు; సిద్ధార్థరెడ్డి తల్లితండ్రులకు మాత్రం ఆ సౌకర్యం ఎట్లా కల్గించారు; ప్రత్యూష చనిపోయిన

తొరవ 7వ పేజీలో

అరవడం వరకేనా ప్రతిపక్షం బాధ్యత?

అసెంబ్లీలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న పాత్ర పట్ల సర్వత్రా అసంతృప్తి రగులుకొంటున్నది. విమర్శలు, ఆరోపణలతో కాలక్షేపం సృష్టించడం తప్ప ప్రభుత్వం చేసే తప్పులను సరిదిద్దడంలో శ్రద్ధ చూపడం లేదన్నదే ఈ అసంతృప్తికి కారణం.

అసెంబ్లీలో ప్రతి రోజూ ఏదో ఒక సంఘటనపై రచ్చ జరపడం మామూలే; కాంగ్రెస్, సిపిఎం, ఎంఐఎం పార్టీలు క్రమం తప్పకుండా అలజడి సృష్టిస్తూనే వున్నాయి. కాని ఆ అలజడి కేకలు, అరుపులకు మాత్రమే పరిమితమౌతున్నది. ప్రభుత్వం తన తప్పులు సరిదిద్దుకోక తప్పని పరిస్థితి కల్పించడానికి ఉపకరించడం లేదు.

మన ముఖ్యమంత్రి మహా మొండిఘటం అన్న సంగతి నిజమే. కరెంట్ ఛార్జీల ఉద్యమంలో 90 మంది ఎమ్మెల్యేలు నిరాహార దీక్ష చేసినా ఆయనలో చీమ కుట్టిన స్పందన కూడా లేదు. బషీర్‌బాగ్ కాల్పులకు కూడా చలించని రాతి హృదయం ఆయనది. అటువంటి బండ మనిషిని మాటలతో లొంగ దీయడం చిన్న పని కాదు. అట్లని ప్రతిపక్షాలు తమ ప్రయత్నం వదలి వెయ్యడం మంచిది కాదు.

గత వారం అసెంబ్లీలో కుప్పం వ్యవసాయ ప్రయోగాలపై చర్చ జరిగింది. ఇజ్రాయిల్ సాంకేతిక పరిజ్ఞానంతో మెట్ట వ్యవసాయం చేస్తున్నారు అక్కడ. ఆ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలు బూడిదలో పోస్తున్నదో లెక్కలేదు. రెండు వందల ఎకరాలలో ప్రయోగాత్మక సేద్యం కోసం కన్సల్టెంట్లకు 13కోట్ల రూపాయలు చెల్లించారు. ఈ వ్యవసాయ క్షేత్రంపై మొత్తం ఖర్చు 48కోట్ల రూపాయలు. ఇంత ప్రభుత్వ ధనాన్ని దుబారా చేసి వారు సాధించింది ఏదైనా వుందా అంటే లేదనే చెప్పాలి. ఈ ప్రయోగంలో పాలు పంచుకున్న రైతులెవరూ దానిని కొనసాగించడానికి సిద్ధంగా లేరు. మాకు ఈ వ్యవసాయం వద్దు అంటే వద్దు అని పారిపోతున్నారు వారు. ఎకరాకు పాతిక లక్షల వరకు ఖర్చు పెట్టిన ఇజ్రాయిల్ నిపుణులు అందులో పాతిక భాగం కూడా ఫలితం రాబట్టలేక పోతున్నారు. ముఖ్యమంత్రి స్వంత నియోజకవర్గంలో ఆయన స్వంతంగా పర్యవేక్షించే పథకం కాబట్టి అధికారులు ప్రతి ఖర్చులో కళ్లు మూసేస్తున్నారు. ఒక్క పనికి కూడా టెండర్లు లేవు; కొనే వస్తువులపై అదుపు లేదు; ఆడిట్ లేదు. అంతా ఇష్టారాజ్యం.

రైతులకు సంబంధించిన ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడం వరకు చేశారు కాని - ఇందులో ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దమని పట్టుబట్టడంలో ప్రతిపక్ష నేతలు మౌనం వహించారు. కిరణ్‌కుమార్ రెడ్డి, డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి, మైసూరారెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు ఇటు వ్యవసాయ మంత్రి అటు ముఖ్యమంత్రి కూడా సమాధానం చెప్పలేకపోయారు. టెండర్లు పిలవకుండా, ఇజ్రాయిల్‌లో వారి అనుభవం ఏమిటో తెలుసుకోకుండా మీకు నచ్చిన వారిని పిల్చి ఇంత డబ్బు ఎట్లా అప్పచెప్పారు అని ప్రతిపక్షాలు అడుగుతుంటే ఏమి చెప్పాలో తెలియలేదు మంత్రులకు. దీనిపై దర్యాప్తు జరపాలని, ఈ ప్రయోగాలు రాష్ట్రంలో మరొక చోట జరిపేటప్పుడు ఇదే పొరపాట్లు జరగకుండా చూడాలని ప్రతిపక్షాలు పట్టుబట్టి వుంటే ఒప్పుకోక తప్పని పరిస్థితి ప్రభుత్వానిది. కాని చర్చను ఉత్కంఠ దశకు తీసుకవెళ్లిన ప్రతిపక్ష నేతలు చివరన ఒక్క మాటతో

తొరవ 7వ పేజీలో

పెండ్లి సందళ్ల సందర్భముగా
మెగా షోరూమ్ నెల్లూరు చందన బ్రదర్స్ వారి లక్షల విలువగల పెండ్లి కానుకలు
ఇదే మా ఛాలెంజ్ : 15.3.2002 నుండి ప్రారంభం
అందరిలా రేట్లు పెంచి గిఫ్ట్‌లు ఇవ్వడం లేదు. నిజమైన తగ్గింపు ధరలకే ఈ బహుమతులు ఇస్తున్నాము.
స్వయంగా విచ్చేసి ధరల తేడా గమనించండి! మార్కెట్‌రేట్ల కన్నా తగ్గింపు ధరలకే ఛాలెంజ్ అమ్మకాలు
ప్రతిరోజూ సరికొత్త స్టాకుతో అత్యాధునిక ఫ్యాన్సీ పట్టుచీరలతో మీ ముందుకు వస్తున్న నెల్లూరు చందన బ్రదర్స్ వారి పెళ్లి పట్టుచీరలు
ప్రతి రూ.2000/- కొనుగోలుపై ఒక వీఐపి సూట్‌కేస్
ప్రతి రూ.4000/- కొనుగోలుపై బంగారునాణెం లేదా గిఫ్ట్‌ప్యాక్
ప్రతి రూ.6000/- కొనుగోలుపై ఒక వాటర్ ఫిల్టర్
ప్రతి రూ.10000/- కొనుగోలుపై ఒక టైటాన్ గోల్డ్‌వాచ్ (సొనాటా)
ప్రతి రూ.15000/- కొనుగోలుపై ఒక మిక్సర్ గ్రైండర్
ప్రతి రూ.20000/- కొనుగోలుపై ఒక 6 x 4 కాట్
ప్రతి రూ.25000/- కొనుగోలుపై ఒక గోల్డ్ రింగ్
ప్రతి రూ.30000/- కొనుగోలుపై ఒక గోద్రేజ్ లాంటి బీరువా
ప్రతి రూ.40000/- కొనుగోలుపై ఒక వాషింగ్ మిషన్ & డ్రైయర్
ప్రతి రూ.50000/- కొనుగోలుపై ఒక బంగారు నక్లెస్
ప్రతి రూ.60000/- కొనుగోలుపై ఒక కలర్ టి.వి.
డిస్కౌంట్ కార్డుల వారికి బహుమతులు వర్తించవు.


ALL BANK CARDS ACCEPTED
లక్కీడ్రా కాదు ప్రతి కొనుగోలుపై స్పాట్ గిఫ్ట్ డెలివరీ
స్వయంగా విచ్చేసి ధరల తేడాను గమనించండి.
Raji Ads, Ph: 327721

చేతికందే దూరంలోని బందిపోట్లను చేజార్చి సిగ్గుపడుతున్నది జిల్లా పోలీసు

నెల్లూరు జిల్లాలో ఇటీవల దొంగతనాలు, దోపిడీల తీరు పెచ్చింది. గత నెల రోజుల కాలంలో జిల్లాలో ఎక్కడో ఒకచోట, ఏదో ఒక దారి దోపిడీ సంఘటన జరుగుతూనే వుంది. వీటన్నిటి లోకి ప్రత్యేకంగా చెప్పదగింది - మొన్న 17తేది ఆదివారం వేకువ ఝామున నెల్లూరు టౌన్ శివార్లు దాటాక జరిగిన పెట్రోల్ బంకుల దోపిడీ.

టౌన్ దక్షిణ సరిహద్దులలో, బాలాజీ స్టీల్స్ దగ్గర వున్న పవన్ ఫిల్లింగ్ స్టేషన్‌పై ముగ్గురు బంది పోట్లు దాడి చేశారు. పెట్రోల్ బంకు అద్దాల తలుపులు బ్రద్దలు కొట్టి, లోపలున్న వుద్యోగులను చితకతన్ని క్యాష్ బాక్స్‌లోని సొమ్ము అంతటిని మూటకట్టుకొని, ఒక మారుతి వ్యాన్‌లో పలాయనం చిత్తగించారు. ఆ తర్వాత వారి కళ్లు అప్పయ్య గేట్ బ్రిడ్జి దగ్గరున్న మరొక పెట్రోల్ బంకు మీద పడింది. అక్కడ కూడా ఇదే రీతిలో దోపిడీ జరిపారు.

జాతీయ రహదారి మీద ఇటువంటి దోపిడీలు సర్వసాధారణం. ఎడాదికో, రెండేళ్లకో ఒకసారి పోలీసులు అదమర్చి వున్న సమయం చూసుకుని, దొంగ దెబ్బకొట్టి దోచుకోవడం తరచూ జరుగుతున్నది. అయితే ఈ రెండు దోపిడీలలో వోషం - వెంకటాచలం నుంచి తడ వరకు పోలీసు యంత్రాంగం సమస్తం మొదటి దోపిడీ జరిగిన వెంటనే అప్రమత్తం అయినప్పటికీ ఏమీ చేయలేక చేతులెత్తేయడం. బందిపోట్ల సమాచారం అందగానే ఇటు నెల్లూరు నుంచి, అటు గూడూరు నుంచి పోలీసులు వారిని తరుముకున్నారు. ఒక డిఎస్పీ, అరడజను మంది ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు; వందమందికి పైగా కానిస్టేబుళ్లు, రిజర్వు పోలీసు బలగం ఈ బందిపోట్ల వేటలో రెండు గంటల పాటు జాతీయ రహదారిపై ఆ తర్వాత అనుమానిత గ్రామాల్లో గందరగోళం సృష్టించింది. టౌన్ దాటి పది పదిహేను మైళ్ల దూరంలోనే బందిపోట్లు వెళ్తున్న మారుతి వ్యాన్‌ను పనికట్టారు పోలీసులు. అక్కడ నుంచి దాన్ని తరమడం మొదలు పెట్టారు. అయితే ఆ దొంగలెవరో గుండెలు తీసిన బంట్ల వలె వున్నారు - ఇంత మంది పోలీసులు తమను తరుముకుని వస్తున్నా లెక్క చేయకుండా, సరదాగా రోడ్డు మీద కారు రేస్ నిర్వహించారు వారు. పట్రంగం వరకు నడిచింది ఈ వేట. అక్కడ వ్యాన్ వదిలేసి, పెట్రోల్ బంకుల్లో నుంచి తెచ్చిన నోట్లు మూటకట్టుకొని చిల్లర నాణాల సంచి రోడ్డు ప్రక్కన పడవేసి, చీకటిలో కల్సి పోయారు వారు.

జిల్లా పోలీసు యంత్రాంగం సమస్తం ఈ అవమానం తట్టుకోలేక తల్లడిల్లి పోతున్నది. దొంగతనాలు నివారించలేక పోవడం ఒక రకం; చేతికి చిక్కి అందే దూరంలో బందిపోట్లు తమను ఆట ఆడించి, తప్పించుకోవడం అవమానకరమే కదా? ఒక్క పోలీసు అధికారి అయినా తమ ముందు వెళ్తున్న

ఎస్పీ గారి నిపుణతకు, సమర్థతకు పరీక్ష ఎదురైంది

మారుతి వ్యాన్‌పై కాల్పులు జరిపివుంటే వారు తప్పించుకుని వెళ్లే అవకాశం దొరికేది కాదు. కాని ఎందువల్లనో ఎవరూ ఆ సాహసం చేయలేదు. దొంగలు వెళ్తున్న వ్యానును వెంబడించి, అడ్డం పడి, దానిలోవున్న వారిని లొంగదీసుకోవాలన్న ధోరణిలోనే వేట సాగించారు వీరు. ముందున్నది దొంగలని తెల్సినా కాల్పులు జరపాలంటే మనసు రాక పోవడానికి పోలీసుల కారణాలు పోలీసులకు వున్నాయి. దురదృష్టవశాత్తు ఆ వ్యాన్‌లో వున్నది దొంగలు కాకపోయినా, వారు దొంగలని రుజువు చేయలేకపోయినా కాల్పులు జరిపినందుకు పోలీసు అధికార్లు ఎంత మందికి సమాధానం చెప్పవల్సి వుంటుందో, ఎంత మానసిక యాతన అనుభవించవల్సి వుంటుందో మాటలతో చెప్పలేము. అయితే కనీసం టైర్ పంచర్ చేయడం కోసమైనా తుపాకి పేల్చి వుండాల్సింది.

నెల్లూరు పోలీసుల చేతి నుంచి తప్పించుకున్న ఈ బందిపోట్లు ముందు రోజు ఒంగోలులో ఇదే రీతిలో పెట్రోల్ బంకులను దోచుకున్నారు.

ఇటువంటి బందిపోటు సంఘటనలు జిల్లాలో ఇటీవల చాలానే జరిగాయి. గత నెల 10తేది రాపూరు - సైదాపురం రోడ్లో నాలుగు లారీలను నిల్చి, డ్రైవర్లను చితకతన్ని వారివద్ద వున్న సొమ్మునంతటిని దోచుకున్నారు. ఆ ప్రక్క రోజు సైదాపురం నుంచి వస్తున్న ఒక ఆర్టీసి బస్సును గ్రిద్దలూరు గ్రామం దగ్గర నిల్చి, కండక్టర్‌ను కొట్టి, దోపిడీ జరిపారు. ఆ మధ్య తడ దగ్గర తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ క్యాష్ చెస్ట్‌తో వెళ్తున్న కంటైనర్ లారీని దోచుకోవడానికి ప్రయత్నం చేసిన సంఘటన తెల్సిందే. ఈ దోపిడీలకు సంబంధించి ఇంత వరకు పోలీసులు చిన్న పాటి పోబిడి కూడా తీయలేక పోతున్నారు.

మరొక ప్రక్క జిల్లాలో ఇటీవల జరిగిన మిస్టరీ హత్యల పరిస్థితి కూడా అట్లానే వుంది. మనుబోలు దగ్గర, జిటి రోడ్డు ప్రక్కన ఒక మహిళను తల మొండెం వేరు చేసి మరీ చంపిన కిరాతకులెవరో ఇప్పటికీ అంతు చిక్కడం లేదు. తడ మండలం పూడి గ్రామం దగ్గర జరిగిన నిమ్మల వెంకటేశ్వర్లు హత్య కాని; గూడూరు లాడ్జీలో రెండు వారాల క్రితం జరిగిన యువకుడి హత్య కేసు కాని మిస్టరీగానే వుండి పోయాయి.

నెల్లూరు ఎస్పీ శ్రీనివాసరెడ్డి సమర్థతకు పరీక్ష - ఈ కేసుల దర్యాప్తు. టౌన్లో రౌడీయిజం అణిచి వేయడం, పోలీసు స్టేషన్లలో రాజకీయ పలుకుబడి, ప్రమేయాలు తగ్గించడం వంటి వాటిలో ఎస్పీ గారు ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే నేర పరిశోధన, బందిపోట్ల అదుపు వంటి సాధారణ పోలీసు విధులలో తన నిపుణత నిరూపించుకొనే అవకాశం ఇంత వరకు దొరకలేదు ఆయనకు. అది ఇప్పుడు లభించింది. నేర పరిశోధనకు కరుకుదనం కంటే చురుకుదనం, కఠినత్వం కంటే నిపుణత్వం కావాలి. ఈ బందిపోటు సంఘటనలు, మిస్టరీ హత్య కేసులు సత్వరం పరిష్కరించగల్గితే ఎస్పీ గారికి మంచి పేరు వస్తుంది; జిల్లాలో

తొరవ 6వ పేజీలో

ఎమ్మెల్యే కృష్ణయ్యపై క్రమశిక్షణా చర్య - ఎందుకు? ఎవరికోసం?

రాజ్యసభ ఎన్నికలలో స్వంతంత్ర సభ్యుడిగా పోటి చేయడానికి విఫల ప్రయత్నం చేసిన నెల్లూరు జిల్లా ఆత్మకూరు కాంగ్రెస్ శాసనసభ్యుడు బొల్లినేని కృష్ణయ్యపై క్రమశిక్షణా చర్య తీసుకోవాలని కాంగ్రెస్ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. పిసిసి అధ్యక్షుడు సత్యనారాయణరావు, సిఎల్పీ నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి దీనిపై ఒక విడత చర్చ జరిపినట్లు సమాచారం.

ఈ ప్రతిపాదన ఎవరి నుంచి వచ్చిందో, ఎవరి కోసం పరిశీలన జరుగుతున్నదో తెలియదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో ఇటువంటి ప్రయత్నాలు సర్వ సాధారణం. అందులోనూ కృష్ణయ్య నామినేషన్ కూడా వేయలేదు. కేవలం పత్రికా వార్తలమీదనే ఆయనపై చర్య తీసుకోవాలని ఆలోచన చేయడం విచిత్రంగా కన్పడుతున్నది.

కృష్ణయ్య కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెల్చినప్పటికీ కాంగ్రెస్ సంస్థలు వేటితోనూ పెద్దగా సంబంధం పెట్టుకోలేదు. సిఎల్పీ, పిసిసి సమావేశాలకు హాజరు కాడు. అయితే తన నియోజక వర్గం వరకు ఆయన కాంగ్రెస్ పార్టీ బరువు భుజానికి ఎత్తుకుని మోస్తుంటాడు. మొన్న జిల్లా పరిషత్ ఎన్నికలలో సైతం దాదాపు కోటి రూపాయలు ఖర్చు పెట్టి కాంగ్రెస్ అభ్యర్థులను గెల్పించాడు. ఆ నియోజక వర్గంలో ప్రతిరోజూ తెలుగుదేశంతో పోరాటం జరుపుతూనే వుంటాడు. ఇప్పుడు కూడా విద్యుత్ సంస్థ రీకోపై పెద్ద రచ్చ జరుగుతున్నది. ఆయనకు తెలుగు దేశంతో సంబంధాలు జాస్తి. ముఖ్యమంత్రికి సన్నిహిత మిత్రుడు. బిజెపి, సిపిఎం పార్టీలలో కూడా ఆయనకు సన్నిహితులు వున్నారు. కాంగ్రెస్‌లో ఇటువంటి సన్నిహితులు సర్వ సాధారణం. చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నేరుగా సిఎం వద్దకు వెళ్లి తమ పనులు అడిగి ఉత్తర్వులు తెచ్చుకుంటూ వుంటారు. పెద్ద స్థాయి నేతలు సైతం స్వంత పనులు పడితే ముఖ్యమంత్రిని సంప్రదించడానికి వెనుకా ముందు చూడరు.

ఎన్నికలలో కాంగ్రెస్ వ్యతిరేక చర్యలకు పూనుకోవడం కూడా వీరికి అలవాటే. తమ విరోధులను ఓడించడానికి ప్రత్యక్షంగానే ఇతర పార్టీలతో చేతులు కలుపుతుంటారు; పైగా అట్లా ప్రయత్నం చేసి తమ విరోధుల పొగరు అణిచామని గర్వంగా చెప్పుకోవడం కూడా సర్వసాధారణం. రాజ్యసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేసే సాంప్రదాయం కాంగ్రెస్‌లో మొదటి నుంచి వుంది. దీన్ని తిరుగుబాటు క్రింద కూడా పరిగణనకు తీసుకోరు. గత ఎన్నికలలో టక్కస్ క్రానికల్ అధినేత తిక్కవరపు వెంకట్రామ రెడ్డి కూడా ఇదే రీతిలో నామినేషన్ వేసి, ఓడి పోయాడు.

ఈ గత చరిత్ర అంతా తెల్సి కూడా కృష్ణయ్య మీద చర్య తలపెట్టడం ఎందుకో అర్థం కావడం లేదు. పైగా కృష్ణయ్య తిరుగుబాటు అభ్యర్థిగా నిలవడానికి ప్రయత్నం చేశారన్న పత్రికా వార్తలు తప్ప ఎక్కడా రుజువు లేదు. ఆయన కనీసం నామినేషన్ కూడా వేయలేదు. అటువంటప్పుడు చర్యకు అవకాశం ఎక్కడ వుంటుంది?

ఈ ప్రతిపాదనకు కారణం కృష్ణయ్య మీద అలుక లేదా కాంగ్రెస్ పార్టీలో కఠినమైన క్రమశిక్షణ నెలకొల్పాలన్న సదుద్దేశ్యం కారణాలు కాదు. కృష్ణయ్య మీద ఎవరికి అలుక, కోపం వుండే అవకాశం లేదు. ఆయన ఎవరితోనూ వ్యక్తిగత సంబంధాలు అంత దూరం చెడకొట్టుకోడు. నొప్పింపక తానొవ్వక తప్పించుక తిరిగే ధన్యజీవి కృష్ణయ్య. అయితే ఆయన మీద చర్య అంటే కాంగ్రెస్‌లోని కొందరు అగ్రనేతలకు తొడపాశం పెట్టినట్లు వుంటుందన్న కోరికే ఈ ఆలోచనకు దారి తీసిందనడం నిజం. అయితే గురివింద నలుపు సామెత వలె వుంటుంది - పిసిసి, సిఎల్పీ నేతలు క్రమశిక్షణా చర్యల గురించి మాట్లాడడం. ఏదో కోరికతో ఆ ఆలోచన చేసినా వారు అంత దూరం తెచ్చుకోరనే పరిశీలకుల భావన. ఒకవేళ అటువంటి చర్యలకు దారి తీసినా కృష్ణయ్య పెద్దగా పట్టించుకునే పరిస్థితి లేదు. ఆయన కూడా ఎప్పుడెప్పుడా అనుకుంటున్నారు - రాజకీయాల పీడ పడలేక. పార్టీ బహిష్కారం జరిగితే తెలుగుదేశం ప్రభుత్వంతో సన్నిహితం మరింత దట్టంగా కుదురుతుంది.

THE UNDISPUTED LEADER

KING AMONG CEMENTS

Priya Cement

43 / 53 / Coastal King / Super Grade Cement

విహెచ్‌పిని ఎందుకు నిషేధించరు?

గుజరాత్ రాష్ట్రంలోని గోద్రా రైల్వే స్టేషన్‌లో మంటలకు ఆహుతైన కరసేవకుల చితా భస్మాన్ని దేశమంతా ప్రదర్శన జరిపి, అన్ని నదులలో నిమజ్జనం చేయాలని నిర్ణయం తీసుకున్నది విశ్వహిందూ పరిషత్. దీనికొక అందమైన పేరు - ఆర్తియాత్ర - కూడా పెట్టారు వారు. చనిపోయిన వారి అస్థికలను పవిత్ర నదులలో విడవడం అన్నది హిందువులకు వున్న సాంప్రదాయమే. అయితే ఇప్పుడు విహెచ్‌పి తలపెట్టిన ఆర్తియాత్ర మాత్రం ఆ సాంప్రదాయాన్ని పాటించడానికి కాదన్నది స్పష్టం. కరసేవకుల చితాభస్మం దేశమంతటా తిప్పితే హిందువులలో భావోద్రేకం కల్గించవచ్చునని, తద్వారా ముస్లిం మతస్తుల పట్ల ద్వేషభావం రగిలించవచ్చునన్నది వారి దురాలోచన. అయోధ్య రామాలయ నిర్మాణం వాయిదా పడిన తర్వాత వారికి దొరికిన అస్త్రం ఇది.

మరొక ప్రక్క రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కూడా ముస్లిం ప్రజలలో అనిశ్చిత భావం రగిలించడానికి చేయవల్సిన దుష్ట కార్యాలన్నీ చేస్తున్నది. మెజార్టీ హిందువుల మంచితనం చూరగొన్నప్పుడే మైనార్టీ మతస్తుల మనుగడ సుఖప్రదం అవుతుందని వారు చేస్తున్న ప్రకటనలు కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి తప్ప మరి దేనికీ కాదు.

ఈ రెండు సంస్థల ధోరణి చాలా అభ్యంతరకరంగా వుంది. దేశంలో రామాలయ నిర్మాణం, మత భావనలు తప్ప మరే సమస్యలు లేవన్నట్లు ప్రవర్తిస్తున్నారు. తమ మతోన్మాదం వల్ల ప్రజలలో ఎంతటి అసమ్మతి చెలరేగుతున్నదో, దానివల్ల ఎన్ని విలువైన ప్రాణాలు హరించుక పోతాయో గ్రహించడం లేదు. గ్రహించినా పట్టించుకోవడం లేదు. దేశం ఏమై పోయినా పర్వాలేదు, మా రామాలయం మాకు దక్కితే చాలు అన్నట్లుంది వీరి వైఖరి. వీరి లక్ష్యం అయోధ్య రామాలయం కాదు - తమ రహస్య అజెండాను నెరవేర్చుకోవడానికి రాముడు ఒక సాకు మాత్రమే. రామ జన్మభూమిలో ఇప్పుడు మసీదు లేదు; దాన్ని వారే కూలగొట్టారు; ఆ స్థలం ఖాళీగా లేదు; వారే ఒక తాత్కాలిక దేవాలయం నిర్మించారు. అక్కడ ప్రతి దినం పూజలు కూడా జరుగుతున్నాయి. రామజన్మ భూమిలో రాముడి గుడి వుండాలన్నది హిందువుల ధర్మ సమ్మతమైన కోరిక అని వీరు చేస్తున్న వాదన నిజమేనని అంగీకరించినా వారి కోరిక ఎప్పుడో తీరిపోయింది. అయినా వారి విషపుటాలోచనలు మాత్రం కొనసాగుతున్నాయి.

విహెచ్‌పి కాని, ఆర్ఎస్ఎస్ కాని విడి విడి సంస్థలు కావు. బిజెపి రాజకీయానికి అవి కుడి ఎడమ భుజాలు. తమ ప్రభుత్వం, తమ పార్టీ ఎల్లవేళలా అధికారంలో వుండడం ఒక్కటే వీరికి కావల్సింది. అందుకోసమే ఈ కుత్సితపు పనులు, పాశవిక కుట్రలు. రాజకీయం కోసం, అధికారం కోసం దేశంలో శాంతిని రేకెత్తించడానికి, ప్రజలలో అనిశ్చిత భావాలను రెచ్చగొట్టడానికి, రక్తపుటేర్లు పారించడానికి సిద్ధపడుతున్న ఈ సంస్థలను వాటి ఇష్టారాజ్యంగా నడవడానికి అనుమతించడం నేరం. విహెచ్‌పి, భజరంగదళ్, దుర్గా వాహిని వంటి సంస్థలు దేశ అస్తిత్వానికి ప్రమాదం తెస్తాయని తెల్సినా సహించడం పాపం. అయోధ్యలో వారెంత విచ్చలవిడిగా ప్రవర్తించింది చూశాం; గుజరాత్ బిజెపి ప్రభుత్వం కిరాయి గూండా తండా వలె మత కలహాలు సృష్టించింది చూశాం; మొన్న ఒరిస్సా అసెంబ్లీపై దుర్గావాహిని, భజరంగదళ్ మూకలుదాడి చేయడం కూడా చూశాం. ఇన్ని చూసిన తర్వాత కూడా ఈ సంస్థలను నిషేధించాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి కల్గక పోవడం అన్యాయం.

తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని సిమి వంటి ముస్లిం మత సంస్థలను నిషేధించినప్పుడు, విహెచ్‌పిని ఎందుకు నిషేధించకూడదు? సిమి వంటి సంస్థలు తుపాకులు పట్టుకుని ప్రజల ప్రాణాలు తీయడానికి కుట్రలు పన్నితే, ఈ సంస్థలు మత విద్వేషం రెచ్చగొట్టడం ద్వారా నెత్తుటేర్లు పారించడానికి సన్నాహాలు చేస్తున్నాయి. దేశంలో శాంతిభద్రతలకు వారెంత ప్రమాదకారులో వీరు కూడా అంతే ప్రమాదకారులన్నది నిజం.

ఇంత క్రూరమైన ఆలోచనలతో మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా విహెచ్‌పి ఏమి సాధించ దల్చింది అన్నది పెద్ద ప్రశ్న. ముందు చెప్పినట్లు అయోధ్య రామాలయ నిర్మాణం ఒక్కటే వీరి లక్ష్యం కాదు. ఆ లక్ష్యం ఎప్పుడో నెరవేరిందన్న వాస్తవం వారి అంతరాత్మలకు తెలుసు. వారి అంతరంగాలలో వున్న అసలు అంతరార్థం - మధ్యంతర ఎన్నికలు

జమీన్‌రైతు

మాత్రమేనని ఒక వూహ. వాజ్‌పాయి ప్రభుత్వం తుమ్మితే వూడిపోయే ముక్కు వలె వుంది. ఎప్పుడు దానికి ఆయువు మూడుతుందో తెలియదు. ఎన్నికలు పెడితే తమకు మళ్లీ అధికార యోగం లేదన్న విషయం వారికి బాగా తెల్సు. మొన్న జరిగిన నాలుగు ఉత్తరాది రాష్ట్రాల శాసన సభల ఎన్నికలలో అది రుజువైంది. ఏదో ఒక అంశంపై మతోన్మాదం రెచ్చగొట్టి, హిందువులలో భావోద్రేకం పెంచితే తప్ప మధ్యంతర ఎన్నికలలో తమకు మనుగడ వుండదనే దురాలోచనతోనే వీరీ విషపూరిత ప్రతిపాదనలు వెలుగులోకి తెస్తున్నారు.

నాగరికత తెల్సిన ప్రతి పౌరుడు ఈ దుర్మార్గపుంస్థల కుత్సితాన్ని నిరసించడం, నిరోధించడం అవసరం. దేశానికి ఇప్పుడు కావల్సింది రామాలయం కాదు - రామ రాజ్యం. పేదరికం తొలగింపు ద్వారా మాత్రమే ప్రజలందరూ సుఖ సంతోషాలతో బ్రతికే రామ రాజ్యం వస్తుంది. పేదరికం తొలగాలంటే దేశ ప్రజలందరూ ఒక్క తాటి మీద నిలబడి కృషి జరపాలి. మతం పేరుతో, కులం పేరుతో దేశం చీలికలు పేలికలైతే మిగిలేది స్మశానం మాత్రమే. దేశాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి, నిరుద్యోగం, అనారోగ్యం, దారిద్ర్యం, అవిద్య వంటి సమస్యల నివారణకు నడుముకట్టి పని చేయవల్సిన సమయంలో దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలను అనుమతించడం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ద్రోహానికి పాల్పడుతున్నది. ప్రధాన మంత్రి వాజ్‌పాయి తన తప్పు తెల్సుకుని విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్, భజరంగదళ్ వంటి సంస్థలను అదుపులో పెట్టడం, మాట వినకుంటే నిషేధం విధించి జైలులో పెట్టడం ద్వారా భారతీయులు నాగరికత తెల్సిన వారని ప్రపంచానికి చాటి చెప్పాలి. అధికారం కోసం ఆయన కూడా ఈ కుత్సితపు ఆలోచనల అమలుకు సహకారం అందజేస్తే చరిత్ర హీనుడిగా భావితరాల వారి శాపానికి గురౌతాడు.

జమీన్‌రైతు

21.2.1952

పేజీలు: 8 వెల: 0-3-0

పోస్టల్ బ్యాలెట్ లాభసాటి వ్యాపారం

నూత్న రాజ్యాంగాన్ని అనుసరించి జరిగిన ఎన్నికలలో వయోజన ఓటింగు పద్ధతి చాలా వరకు సవ్యంగా, న్యాయంగా వుండినది. కాని పోస్టల్ బ్యాలెట్ పద్ధతి అన్యాయాలకు, అక్రమాలకు, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు దారితీసింది. ఏ అభ్యర్థికి ఆ అభ్యర్థి బ్యాలెట్ పత్రాలు చేతికి తీసుకొని, చివరి నిముషంలో వాటిని దుర్వినియోగ అవకాశం ఈ పద్ధతి వల్ల ఏర్పడుతున్నది. నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు వున్న కొన్సిల్ స్థానాలకు జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే ఈ పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలోని లోపభూయిష్టత వ్యక్తమౌతుంది.

ఈ రెండు స్థానాలకు ఆరుగురు అభ్యర్థులు పోటీ చేశారు. ఇందులో కాంగ్రెస్ అధికారయుతంగా అభ్యర్థులను నిర్ణయించకపోయినా, ఆర్. రాజగోపాలరెడ్డి, సుంకు వెంగళ్వరాయుడుగార్లకు కాంగ్రెస్ బలపరచింది. ఇద్దరూ విజయం పొందారు.

గురప్పనాయుడుకు అంత బలం వున్నది, ఇంత బలం వున్నది అన్నది వుత్తదైనది. ఆయనకు వచ్చిన ఓట్లను చూస్తే ఆయనను 93ఓట్ల కంటే అధికంగా లేవని తేలిపోయింది. చివరి నిముషంలో జరిగిన కుంభకోణం వల్ల ఆ 129 ఓట్లున్ను పొందగలిగాడని పరిశీలకుల అభిప్రాయం.

- మా రాజకీయ పరిశీలకుడు

మద్రాసుకు కాంగ్రెస్ మంత్రి వర్గం

కాంగ్రెస్‌లో చేరనున్న 8 మంది

50 ఏళ్ల క్రితం జిల్లా వారం

స్వతంత్రులను చేర్చుకొని, మద్రాసులో కాంగ్రెస్ మంత్రివర్గాన్ని స్థాపించగలదని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి గారు ప్రకటించారు. మిశ్రమ మంత్రివర్గ స్థాపన కాంగ్రెస్‌కు ఇష్టం లేదని, అంతగా విశ్వాస రాహిత్యం తోస్తే, తాము ప్రతిపక్షంగా వ్యవహరించగలమని కూడా

తొలవ 10వ పేజీలో

జనవాణి

వాజ్‌పాయి తప్పుల డప్పు

కేంద్రంలోని వాజ్‌పేయి ప్రభుత్వం పెద్ద తప్పు చేసింది. అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని కోరుతున్న వారి నుంచి కేంద్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి సకల ప్రభుత్వ లాంఛనాలతో శిలాదానం స్వీకరించడం ఎంత వరకు సమంజసం. దేశంలో ఎవరు ఏది దానం ఇస్తామన్నా కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికారిని ఢిల్లీ నుంచి దానం ఇచ్చేవారి వద్దకు పంపిస్తుందా? లేపు ముస్లిం, క్రైస్తవులు, జైనులు, బుద్ధులు, సిక్కులు ఏదైనా కేంద్ర ప్రభుత్వానికి దానం ఇస్తామంటే ఇంకో అధికారిని పంపుతారా? ఇటువంటి నిర్ణయాలు దేశ ప్రజలకు ఎటువంటి భావనను కల్గిస్తాయో ఆలోచించాలి. రామమందిర నిర్మాణం వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో వుంది. అటువంటి సమయంలో మందిర అనుకూలురు కొందరు తాము ఫలానా ఉద్దేశ్యంతో శిలాదాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్పష్టంగా చెప్పినా వాజ్‌పేయి ప్రభుత్వం శిలాదానంగా స్వీకరించడం తప్పు. ఈ విషయాన్ని చెప్పుకోవడం వాజ్‌పేయి వంటి నేతకు తగదు.

నెల్లూరు వి.అరుణకుమారి

పొణకా కనకమ్మే సర్వస్వం!

కస్తూరిదేవి విద్యాలయం ఎందువల్లో ఈ మధ్య వివాదాస్పదమయ్యింది. ఈ స్కూల్‌లో 1945లో చదువుకొన్న విద్యార్థినిగా కొన్ని విషయాలు ప్రస్తావించదలిచాను. నేను చేరిన సంవత్సరంలోనే విద్యా సంస్థను దర్గామిట్టకు తరలించడం జరిగింది. చాలా విశాల ప్రాంగణం. పెద్ద పెద్ద వృక్షాలు, మధ్యలో చిన్న పంట కాలువ, దాని ప్రక్కనే కోనేరు. ఆ ప్రశాంతమైన వాతావరణం విద్యాలయం ఆశ్రమాన్ని తలపించేది. మాకు ప్రకృతి ఒడిలోని బడిలో చదువుకున్నట్లుండేది. పొణకా కనకమ్మ గారు ఆ సువిశాల ప్రాంగణంలో తిరుగుతూ పనులు చేయిస్తూ అంతటా ఆమే అయ్యి కనిపించేవారు. ఆమెకు తోడుగా ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ వుండేవారు. ప్రతిదినం జమీన్‌రైతు అధినేత నెల్లూరు వెంకట్రామానాయుడు వచ్చి అక్కడ

తొలవ 10వ పేజీలో

నెల్లూరులో ప్రప్రథమంగా కంప్యూటరైజ్డ్ (సాఫ్ట్‌వేర్)
సెల్‌ఫోన్ సర్వీసింగ్ సెంటర్

అన్ని కంపెనీల సెల్‌ఫోన్స్, డిజిటల్ డైరీస్ మరియు క్యాలికులేటర్స్ రిపేరు చేయబడును.

మోడరన్ వాచ్ & ఎలక్ట్రానిక్స్
గాంధీబొమ్మ సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు, ఫోన్ : 325097

కూతుర్ని చంపిన కసాయి!

తన రక్తం పంచుకొని పుట్టిన బిడ్డను చంపేసి గుట్టుచప్పుడు కాకుండా శవాన్ని కాల్చివేసిన కసాయి తండ్రి కిరాతకం చుట్టు ప్రక్కల వారి ద్వారా వెలుగులోకి వచ్చింది. బాలాజీనగర్‌లోని



గౌడ హాస్టల్ ప్రాంతంలో గతకొన్నేళ్లుగా రామిరెడ్డి - పద్మ దంపతులు కాపురముంటున్నారు. వీరికి 17ఏళ్ల కుమార్తె కళ, 16ఏళ్ల కుమారుడు వున్నారు. సంపాదన తక్కువైన రామిరెడ్డి, ఏదో విధంగా డబ్బు తెచ్చివ్వమని, భార్యా, కుమార్తెలను వేధించేవాడట. ఇతని హింస భరించలేక భార్య ఇల్లువదలి వెళ్లిపోయింది. కాని చదువుకొని పైకిరావాలన్న పట్టుదలతో కళ సర్వోదయ కాలేజీలో మొదటి సంవత్సరం డిగ్రీ చదువుతూ, కాలేజీ అయ్యాక టెలిఫోన్ బూత్‌లో పనిచేసేది. ఆమెకు వచ్చే కొద్దిపాటి మొత్తాన్ని కూడా తండ్రికి తెచ్చిచ్చేదట. జీతం తెచ్చి ఇచ్చే సమయంలో తల్లిని వెతికి తీసుకురమ్మని తండ్రిని ప్రాధేయపడేదట. 19తేది ఉదయం 10గంటల ప్రాంతంలో కళ శవమయ్యింది. ఈ వ్యవహారాన్ని గుట్టుగా వుంచిన రామిరెడ్డి మూడు గంటల ప్రాంతంలో ఆమె శవాన్ని మరో ఇద్దరు వ్యక్తుల సహాయంతో ఆటోలో తీసుకెళ్లి

కొరవ 11వ పేజీలో



నెల్లూరు గోమతీ స్కూల్ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఏగరవేస్తోన్న జిల్లాకలెక్టర్ చంద్రకుమార్ దంపతులు, ప్రిన్సిపల్ స్కూల్ డైరెక్టర్ పి. అరుణ వున్నారు.

బియ్యం ధరలకు రెక్కలు

రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరతోపాటు కొనేవాళ్లు లేకపోయినా మార్కెట్‌లో గత రెండు వారాల నుంచి బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. మిల్లర్లు గతంలో తాముకొన్న ధాన్యాన్ని, బియ్యంగా చేసి తమ

నెల్లూరుసంగతులు

గోడౌన్లలో దాచేసి కృత్రిమ కొరతను సృష్టించడం, రైతుల వద్ద పాత ధాన్యం నిల్వలు లేకపోవడం వల్ల బియ్యం ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. మొన్నటి వరకు మార్కెట్‌లో 12 రూపాయలు అమ్ముతుండిన 56 నెంబరు రకం బియ్యం కేజీ 13 రూపాయలయ్యాయి. లావులు 13 రూపాయల నుంచి 15 రూపాయలు, సన్నాలు 15 రూపాయల నుంచి 16.50 రూపాయలయ్యాయి. నెల్లూరీయులు ప్రీతిగా తినే జిలకర మసూరి బియ్యం కేజి 17 రూపాయల నుంచి 18.50 అయ్యాయి. ఈ రేట్లకు అనుగుణంగానే బియ్యం బస్తాల రేట్లు పెరిగాయి. ప్రభుత్వం పనికి ఆహారపథకంలో భాగంగా రేషన్‌షాపుల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యానికి పాలిష్‌పెట్టి, రకాన్ని బట్టి రేటు నిర్ణయించి నెల్లూరు టౌన్‌లోని ఎక్కువ శాతం షాపుల్లో అమ్ముతున్నారు. మామూలుగా చౌకధరల దుకాణాల్లో ఇస్తున్న బియ్యం మరీ నాసిరకంగా వుండడం వల్ల వేళ్ల మీద లెక్కపెట్టగల్గిన వారు తప్ప టౌన్‌లోని వారంతా

కొరవ 12వ పేజీలో

ఇది ముదనష్టపు రైల్వే!

నెల వ్యవధిలో నెల్లూరుకు సమీపంలో జరిగిన రెండు రైలు ప్రమాదాల వల్ల రైల్వే శాఖకు దరిదాపులు 8కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లింది. ఈ రెండు ప్రమాదాలకు రైల్వే శాఖ నిర్లక్ష్యమే కారణం. కాని జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన రైలు ప్రమాదాలపై జరిపిన దర్యాప్తు నివేదికల్లో అసలు కారణాలేవీ ప్రస్తావించక పోవడం ఆ శాఖ దివాలా కోరుతనానికి నిదర్శనమనాలి. వెంకటేశ్వరపాళెం - కావలి రైల్వే స్టేషన్‌ల మధ్య గత నెల 12తేది రేణిగుంట నుంచి విశాఖపట్టణం వెళ్తుండిన బిసిఎన్ ప్రత్యేక గూడ్స్ పట్టాలు తప్పింది. ఈ ప్రమాదం మూలంగా రైల్వే శాఖకు మూడు కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదానికి కారణం శోధించకుండానే రైల్వే ఉన్నతాధికారులు ప్రమాదానికి విద్రోహ చర్యే కారణమని ముందు ప్రకటించారు. కాని ప్రమాదానికి విద్రోహ చర్య కారణం కాదని విజయవాడ రైల్వే ఎస్పీ రాజేంద్రనాథ్ సంఘటనా స్థలికి వెళ్లివచ్చి తేల్చి చెప్పేశారు. ఈ నెల 15తేది కోవూరు బైపాసు రోడ్డు ప్రాంతంలో పట్టాలు తప్పిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో రైల్వే శాఖకు ఐదు కోట్ల మేర నష్టం జరిగింది. గత ఏడాది గూడూరు - వెంకటాచలం స్టేషన్ల మధ్య ఎన్నో రైళ్లు లెక్కలేవన్ని సార్లు పట్టాలు

నెలరోజుల వ్యవధిలో 8 కోట్ల నష్టం

తప్పాలి. ఈ ప్రమాదాలన్నింటికీ కారణం తాతలకాలంలో వేసిన పట్టాలు తుప్పుపట్టి పోయి వుండినా వాటిని మార్చక పోవడం, ఫిష్‌ప్లేట్లు బలహీనంగా వుండడం, లైను పటిష్టంగా వుండేందుకు స్లీపర్ల క్రింద వేసిన కంకర నాసిరకంగా వుండడం ముఖ్య కారణాలు. వీటికి తోడు వున్నతాధికార్ల అలసత్వం, పెరిగిన అవసరాలకు అనుగుణమైన పని తీరును సిబ్బంది అలవర్చుకోలేకపోతున్నారు. పర్యవేక్షణ, నిర్వహణ లోపం వెరసి రైల్వే శాఖకు కోట్లాది రూపాయల నష్టం వచ్చి పడుతున్నా ఆ శాఖాధికారులు కుంభకర్ణ నిద్ర నుంచి మేలు కోవడం లేదు.

బాషా మసీదు స్థలం అమ్మేశారు!

నెల్లూరు పట్టణం వక్ఫ్‌బోర్డు, వివిధ మసీదు ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. జబ్బ బలం వున్నవారు దురాక్రమించి అమ్మేస్తుంటే అడిగేవాడు లేడు. పెద్దబజారు సమీపంలో మెట్లిన్స్ రోడ్డుకు పడమరగా వున్న పదహారున్నర ఎకరాల జామియా మసీదుకు చెందిన 70లక్షల విలువ చేసే భూమిని రెండేళ్ల క్రితం అమ్మి సొమ్ము చేసుకున్న వ్యక్తులే మళ్లీ మరో దారుణానికి ఒడిగట్టారు. గతంలో దురాక్రమించి అమ్మిన స్థలాల విషయమై జిల్లా అధికారులు ఎటువంటి

కొరవ 11వ పేజీలో

చిక్కినవారు దొంగలు-చిక్కనివారు?

నెల్లూరు మున్సిపాలిటీలో అలవికాకుండా పెంచేసిన ఇంటి పన్నులతో జనం నెత్తినోరు బాదుకుంటుంటే, మున్సిపల్ పాలకులు మాత్రం తమ స్వాహా పర్వాన్ని అంతరాయం లేకుండా కొనసాగిస్తున్నారు. ఒకపక్క ఇంటి పన్నులకు వ్యతిరేకంగా ఉద్యమం ఊపందుకుంటుంటే మరో ప్రక్క మున్సిపల్ ఖజానా కొల్లగొట్టే కార్యక్రమం జరిగిపోతూంది. నెల్లూరు పట్టణానికి డిఎఫ్‌ఐడి నిధుల పేరుతో జరిగిన సమావేశం ఖర్చుల సాకుతో దొంగ బిల్లులకు రంగం సిద్ధం చేశారు. డిఎఫ్‌ఐడి మార్గదర్శక సూత్రాల ప్రకారం, ఈ పథకంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు 57వేల రూపాయలకు మించి ఖర్చు చేసే అధికారం మున్సిపాలిటికి లేదు. అయితే మన ఛేర్మన్ గారు డిఎఫ్‌ఐడి సదస్సుల పేరుతో ఒకటిన్నర లక్షల రూపాయలకు ఔండర్ పెట్టారు. డిఎఫ్‌ఐడి వర్క్‌షాపు నిర్వహించిన డిఆర్ ఉత్తమ హోటల్ బిల్లు 92వేల రూపాయలైంది. మరో 58వేల రూపాయలు అదనంగా దొంగ బిల్లుల పేరుతో స్వాహా చేసేందుకు రంగం సిద్ధం చేసి, ఒక ప్రతిపాదనను (నోట్ నెం.991) సిద్ధం చేసి కౌన్సిల్ ఆమోదం కోసం ఉంచారు. ఇదిలా వుండగా నెల్లూరులోని డ్రైనేజి, మంచినీటి పైపు లైను, రోడ్డుకు

మేడిపండు మున్సిపాల్టీలో అవినీతి పురుగులు

సంబంధించిన మ్యాప్ తయారు చేసేందుకు ఒక ప్రైవేట్ కంపెనీకి 16లక్షల రూపాయలు చెల్లించేందుకు వీలుగా మరో ప్రతిపాదన సిద్ధం చేసి కౌన్సిల్ ముందుంచారు. చదరపు కిలోమీటరుకు 32వేల రూపాయల చొప్పున, 50 చదరపు కిలోమీటర్లకు 16లక్షల రూపాయల లెక్కన హైద్రాబాద్‌లోని నేషనల్ కన్సల్టెన్సీ ఫర్ ప్లానింగ్ అండ్ ఇంజనీరింగ్ అనే కంపెనీకి ఈ మ్యాప్ తయారీ బాధ్యతను అప్పగించారట. ముదనష్టంగా ఉన్న నెల్లూరుకు ఒక మ్యాపు, దానికి 16లక్షల ఖర్చు అమాయక జనానికీ విషయం తెలిస్తే నోట్లో ఉస్తారు. మ్యాపు తయారీ 16లక్షల ప్రతిపాదనల వెనుక పెద్ద మొత్తంలో బేరసారాలు కుదిరాయంటున్నారు. ఈ ఒప్పందం కార్యరూపం దాలిస్తే కనీసం 10లక్షల సొమ్ము గుటకాయ స్వాహాకామానదు. డిఎఫ్‌ఐడి నిధులు వచ్చింది లేదు చచ్చింది లేదు - దాని పేరుతో ఇలా నిధుల స్వాహాకు రంగం మాత్రం ఇప్పటి నుంచే సిద్ధమయ్యింది. కొత్త కమిషనర్ సోమిరెడ్డి మాత్రం వీటన్నింటికి అడ్డుకట్ట వేసినట్లున్నాడు. ఆయనను దారికి తెచ్చుకొనేందుకు టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలన్నీ ప్రయోగిస్తున్నారు. ఇదిలా వుండగా నెల్లూరు మున్సిపాలిటీలో గతకొన్నేళ్లుగా రాజపోషకులుగా ఉన్న మున్సిపాలిటీ దొంగలను కమిషనర్ సోమిరెడ్డి బుధవారం అర్ధరాత్రి కాపుకాసి

కొరవ 11వ పేజీలో

దర్శించండి ! శ్రీరస్తు !! తరించండి!!!

శ్రీ తీల్వగిరి రంగనాథస్వామివారి దేవస్థానము

నెల్లూరు, ఫోన్ : 331156

బ్రహ్మోత్సవ ఆహ్వానము

తేది 23-3-2002 నుండి 2-4-2002 వరకు



కార్యక్రమముల వివరములు

- తే27-3-2002ది బుధవారం రాత్రి 10-00గం॥లకు - హంసవాహన సేవ
- తే28-3-2002ది గురువారం రాత్రి 10గం॥లకు - బంగారు గరుడసేవ
- తే29-3-2002ది శుక్రవారం సా॥ 6గం॥లకు - కల్యాణోత్సవము
- తే30-3-2002ది శనివారం ఉ॥ 8-30 గం॥లకు - రథోత్సవము
- తే3-4-2002ది బుధవారం రా॥ 7గం॥లకు - తిప్పోత్సవము

తేది 23-3-2002 నుండి 3/4-2002 వరకు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమములు కలవు



గుమ్మనేని ప్రభాకర్

కార్యనిర్వహణాధికారి

భలేమంచి 'దొంగ' బేరం

రాపూరు మండలంలో పనికి ఆహార పథకం కింద మంజూరైన బియ్యం యథేచ్ఛగా చెన్నై తరలి వెళ్తున్నాయి. మండలంలో ఇప్పటి వరకు 30లక్షల రూపాయల మేర పనికి ఆహార పథకం కింద పనులు జరిగినా ఎవరికీ ఓ కిలో బియ్యం కూడ పంపిణీ చేయ లేదు. ఈ పథకంలో భాగంగా పనిచేసిన వారికి కిలో 5-60పైసల చొప్పున బియ్యం కూపన్లు పంపిణీ చేస్తారు. పనులు చేసిన కాంట్రాక్టర్లు తాము పొందిన బియ్యాన్ని స్టాకు పాయింట్ నుంచి నేరుగా లారీల్లో చెన్నై తరలి స్తున్నారు. చెన్నై మార్కెట్‌లో ఈ బియ్యాన్ని 11 రూపాయలకు కొంటుం డడం వల్ల ఇటు పనుల్లోనూ, అటు బియ్యం అమ్మకంలోనూ పనులు పొందిన వారు బాగా లాభపడుతున్నారు. ఈ పథకం పనుల్లో తమకు పర్సం టేజీలు లేకపోవడం వల్ల మండలంలో జరిగిన పలుపనుల విషయమై విజిలెన్స్ శాఖకు పంచాయతీ రాజ్ శాఖ పోబిడి అందించి దర్యాప్తుకు ఆవ్వానించిందని తెలిసింది. మండలంలో మరో 70లక్షల మేర పనికి ఆహార పథకం పనులు జరగాల్సి వుంది.

కామాంధుడికి అధికార పార్టీ అండ

సంగం మండలంలోని జంగాల దొరువు గ్రామంలో ఒక మైనర్ బాలికపై ఆ గ్రామ బ్రాంచ్ పోస్టుమాస్టర్ అత్యాచారం జరిపిన కేసు వ్యవహారాన్ని అధికారపార్టీ నేతలు కొందరు మాఫీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. 17తేది సాయంత్రం జంగాలదొరువు గ్రామంలో ఓ మైనర్ బాలిక బహిర్భూ మికి వెళ్తుండగా సిపెచ్. పూర్ణచంద్ర రావు పథకం ప్రకారం ముళ్ల చెట్లలోకి ఎత్తుకెళ్లి అత్యాచారం జరిపాడు. అనం తరం ఎవరికి చెప్పినా చంపేస్తానని బెదరించాడు. బాలిక, తల్లితండ్రులకు జరిగిన సంఘటన తెలియజేసింది. పోస్టాఫీసులో బిపిఎంగా పనిచేస్తున్న పూర్ణచంద్రరావు గతంలో ఇద్దరు

పనికి ఆహారం అక్రమాలమయం

బాలికలపై అత్యాచారం జరిపిన ఘనుడు. బాధితులకు కొంత నగదు ముట్ట జెప్పి పోలీసుల నుండి తప్పించుకున్నాడు. 17తేది జరిగిన సంఘటనతో స్థానికులు ఆగ్రహం పట్టలేక పూర్ణచంద్ర రావు ఇంటిపై దాడి చేసి చితకబాదారు. దీంతో అతను పరారయ్యాడు. ఈ సంఘటనను పోలీసులకు తెలియకుండా సంగంలో అధికార పార్టీకి అనుకూలురైన గిరిబాబు, గోపి అనే ఆర్యవైశ్య నేతలు రాజీ ప్రయత్నం చేస్తున్నారు. ఎంత నగదు అయినా బాధితురాలికి ఇస్తామని ప్రతి రోజూ రాత్రులు సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఇక ఎప్పుడూ

కొరవ 8వ పేజీలో

గ్రామంలో ఇలా జరుగకుండా పోలీసు లకు ఫిర్యాదు చేయను సిద్ధమవుతున్న బాధితులను అధికార పార్టీ రాజకీయ నేతలు భయపెడుతున్నారు. ఇకనైనా పోలీసులు రంగ ప్రవేశం చేసి ఈ విషయమై విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఆత్మకూరులో షిర్డిసాయి వైద్య శిబిరం

ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నెల్లూరు షిర్డిసాయి రూరల్ వెల్ఫేర్ ఫౌండేషన్, ఆత్మకూరులోని షిర్డి పర్తి సేవాసమితి సంయుక్తంగా 17తేది ఏర్పాటు చేసిన ఉచితవైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆత్మకూరు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వేలాదిగా ప్రజలు ఈ శిబిరానికి తరలి రావడంతో ఉదయం 10గంటలకు ప్రారంభమైన వైద్య సేవలు రాత్రి 11గంటల వరకు కొనసాగాయి. ఆత్మకూరు పరిసర ప్రాంత నివాసి అమెరికాలో పేరు గాంచిన గుండె వైద్యుడు డాక్టర్ టి.రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా పలువురు గుండె వ్యాధి గ్రస్తులను పరీక్షించి, అవసరమైన సూచనలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వందలాది మందికి కంటి పరీక్షలు కూడా చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు షిర్డిసాయి రూరల్ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.సుందరరామిరెడ్డి అధ్యక్షత

కొరవ 8వ పేజీలో



షిర్డిసాయి రూరల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆత్మకూరులో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో మాట్లాడుతున్న కంటివైద్యుడు జి.వి. ప్రసాద్. వేదికపై డాక్టర్లు రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాసరాజు, రామకృష్ణారెడ్డి (అమెరికా), రాజేశ్వరమ్మ, అశోక్, ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుందరామిరెడ్డి, శ్రీధరరెడ్డి వున్నారు.

వీధులనే అమ్మిన ఘనుడు

పొదలకూరు పట్టణ నడిబొడ్డు లోని ఒక వీధిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దురాక్రమించి తన ప్లాట్స్‌లో కలుపుకొన్నాడు. ఈ దురాక్రమణ చూస్తూ ఊరుకోవడంతోపాటు ప్లాటు లే అవుట్‌ను పంచాయతీ ఆమోదింపజేసి నందుకుగాను సర్పంచ్‌కు, కార్యనిర్వహ ణాధికారికి రియల్ ఎస్టేట్ వ్యాపారి డబ్బుతో పాటు, చెరి ఓ ఇంటి ప్లాట్ కానుకగా ఇచ్చినట్లు తెలిసింది. ఈ వీధిని దురాక్రమించి నందువల్ల వ్యాపారి 10లక్షల మేర లాభం పొందాడు. పొదలకూరు పట్టణం నడిబొడ్డులో ఒక నర్సింగ్ హోమ్ ప్రక్కనున్న 30అడుగుల వీధిలో దక్షిణం వైపు పది అడుగుల మేర పొడుగ్గా ఆక్రమించి ప్లాట్లలో కలుపుకొన్నాడు. ప్లాట్లుగా విభజించిన స్థలంలోనే స్టేట్ బ్యాంక్

జిల్లావార్తలు

ఆఫ్ ఇండియా వారికి బిల్డింగ్ నిర్మించియిస్తానని స్థల యజమాని కోటేషన్ పెట్టినట్లు తెలిసింది. పంచా యతీ పరిధిలోని విలువైన స్థలాలను కాపాడాల్సిన సర్పంచ్, కార్యనిర్వహణా

కొరవ 7వ పేజీలో

అశ్రుతర్పణం



కోడూరు సీతారామిరెడ్డి

మా అభివృద్ధికి కారకుడు, నిరాడంబరుడు, నిష్కళంకుడు

శ్రీ కోడూరు సీతారామిరెడ్డి గారు

19.3.2002 తేది మంగళవారం ఉదయం 5 గంటలకు స్వర్గస్థులైనారు.
వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

27.3.2002 తేది	బుధవారం	రాత్రి	నిలుపు
28.3.2002 తేది	గురువారం	ఉదయం	ఎత్తురేవు

తోటపల్లిగూడూరు మండలం, పాపిరెడ్డిపాళెం గ్రామంలో జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

భార్య : కోడూరు సత్యవతమ్మ

సోదరుడు .. వదిన : కోడూరు వెంకటరమణారెడ్డి ... శాంతమ్మ

వదిన : కోడూరు శకుంతలమ్మ
సోదరి : మారంరెడ్డి భూదేవమ్మ

కుమారులు ... కోడళ్ళు
కోడూరు మురళీధర్ రెడ్డి ... మంజుశ్రీ
కోడూరు మధుసూధన్ రెడ్డి ... పద్మజ

కుమార్తె ... అల్లుడు
దేవళ్ళ సుధారాణి ... సంపత్‌కుమార్‌రెడ్డి

మనుమలు : శ్రీహర్ష, నాగార్జున, దినేష్

మనుమరాండ్రు : కావ్య, శిల్ప, దివ్య

నెల్లూరు ముచ్చట్లు

రిమాండుకు రీకో మాజీ ఛైర్మన్

ఆత్మకూరు విద్యుత్ సహకార సంస్థ (రీకో)లో గడచిన ఐదేళ్లలో జరిగిన కోట్ల రూపాయల కుంభకోణం వ్యవహారమై సంస్థ మాజీ ఛైర్మన్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నాన్‌బెయిల్ కేసు దాఖలైన ఆయన కోసం ఆత్మకూరు పోలీసులు వెతుకుతుండగా గురువారం సుబ్బారెడ్డి నాటకీయ ఫక్కీలో నెల్లూరు రెండో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీదేవి ఎదుట లొంగిపోయారు. న్యాయమూర్తి ఏప్రిల్ 5తేది వరకు జ్యుడిషియల్ రిమాండ్‌కు ఆదేశించగా జైలు గడప తొక్కను ఇష్టపడని సుబ్బారెడ్డి మరో మూడు గంటల్లో పెద్దాసుపత్రిలోని ఖైదీల వార్డులో అనారోగ్య పీడితునిగా చేరారు.

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడి ఒకప్పటి శిష్యపరమాణువైన సుబ్బారెడ్డి, గురువు కొమ్మి ఆజ్ఞలు శిరసావహించి తీసుకొన్న నిర్ణయాల వల్ల రీకోలో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని విజిలెన్స్ విచారణలో తేలింది. రెండు నెలల క్రితం ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారులు చేజర్ల మండలం పుల్లనీళ్లపల్లిలో కొమ్మి లక్ష్మయ్య నాయుడు రొయ్యల గుంటల కోసం అక్రమంగా పెట్టిన రీకో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సైతం స్వాధీనం చేసుకొన్నారు. కొమ్మి లక్ష్మయ్యనాయుడు సోదరుడు సిద్ధయ్యనాయుడు దరఖాస్తు చేశాక తాను పుల్లనీళ్లపల్లి రొయ్యల గుంటలకు ట్రాన్స్‌ఫారం ఇచ్చానని, తనను ఈ కేసులో పోలీసులు నిందితుడ్ని చేశాక కూడా లక్ష్మయ్యనాయుడు మాటవరుసకైనా తనను పరామర్శించకపోవటం పట్ల పందిళ్లపల్లి సుబ్బారెడ్డి జమీన్‌రైతు ముఖ్య విలేఖరి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మయ్యనాయుడు నమ్మక ద్రోహని, రీకో ఎండి కె.రమణయ్య సంస్థకు చెందిన పలు కీలక రికార్డులు చించేసినా - సిద్ధయ్య నాయుడు ట్రాన్స్‌ఫారం కోసం పెట్టిన దరఖాస్తును కోర్టులో దాఖలు చేసినట్లు చెప్పారు.

జమీన్‌రైతు ఈ అవినీతిని బయట పెట్టాక రీకో ఆస్తుల స్వాహాకు పాల్పడిన వారు అధికార పార్టీలో గట్టి నాయకులైనా క్రిమినల్ చర్యలకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనంతరాము అభినందనీయులు.

నెల్లూరులో పన్నులు తక్కువన్న కమీషనర్

రాష్ట్రంలోని ఇతర పట్టణాలతో పోల్చుకొంటే నెల్లూరులో ఇంటి పన్నుల పెంపు తక్కువని మునిసిపల్ కమీషనర్ సోమిరెడ్డి చెప్పారు. 21తేది విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే పన్నులు పెంచాను. పన్నుల తగ్గింపు కోసం నెల్లూరులో జరుగుతున్న ఉద్యమాలను మున్సిపల్ డైరక్టర్ దృష్టికి తీసుకపోతానన్నారు. నెల్లూరును అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి వున్నానని దీనికోసం ప్రజలందరూ సహకరించాలన్నారు. పన్నుల తగ్గింపుపై మున్సిపల్ వున్నతాధికారులతో చర్చించను హైదరాబాద్ వెళ్తున్నట్లు స్పష్టం చేశారు.

పెంచిన పన్నులకు బాధ్యత అధికార పార్టీదే

నెల్లూరులో పెంచిన ఇంటి పన్నులకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులే బాధ్యులని ఐక్య పోరాట కమిటీ స్పష్టం చేసింది. గురువారం ఉదయం ఇళ్ల పన్నుల పెంపును నిరసిస్తూ ఐక్య పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ధర్నా అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన నాయకులు పన్నుల పెంపు వ్యవహారాన్ని జిల్లా మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ అనురాధ రాజకీయం చేసి ప్రజల దృష్టిని మళ్లించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కమీషనర్ మీదకు పన్నుల పెంపు బాధ్యత నెట్టి తమకేమీ సంబంధం లేదని చెప్పడం క్షంతవ్యం కాదన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పని చేసే ఉద్యోగిని తమ రాజకీయ బాటలానికి వాడుకోవడం ప్రజాద్రోహమన్నారు. తెలుగుదేశం నాయకులకు చిత్త శుద్ధి వుంటే పన్నుల తగ్గింపు కోసం తమతో కలిసి ముఖ్యమంత్రి వద్దకు రాయబారం రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఆనం జయకుమార్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కప్పిర శ్రీనివాసులు, ఎం.రామచంద్రయ్య, కొండయ్య, పెంచల రెడ్డి, సేతురామిరెడ్డి, సందానిబాష, దాన్‌బాష, దిల్షాద్, పిండి సురేష్, ఎలీషా, అనిత, పులిమిశైలజ, చంద్రశేఖర్, పున్నం బసవయ్య, రామకృష్ణారెడ్డి, వెంచులక్ష్మి, ఈశ్వరయ్య, బాలచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పన్నులు తగ్గించమని టెలిగ్రాం ఉద్యమం

నెల్లూరు మునిసిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని కోరుతూ నెల్లూరు జిల్లా సేవా సమితి ఆధ్వర్యంలో టెలిగ్రాం ఉద్యమం చేపట్టారు. 12వార్డు కౌన్సిలర్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీల డైరక్టర్‌కు గురువారం 50 టెలిగ్రాంలు పంపారు. పెంచిన పన్నులను తగ్గిస్తూ కమీషనర్‌కు ఆదేశాలు ఇవ్వాలని ఆ టెలిగ్రాంలలో కోరారు. ఈ సందర్భంగా ఉద్యమకారులను ఉద్దేశించి కౌన్సిలర్లు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్‌లు మాట్లాడారు.

అసెంబ్లీలో వివేకా

ఎయిడ్స్ వ్యాధికి వాడే మందులపై కేంద్రం పన్నులు తగ్గించినా రాష్ట్రంలో వాటి ధరలు యధాతథంగా వున్నాయని నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి అన్నారు. బుధవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయం ప్రస్తావించి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ఎయిడ్స్ వ్యాధికి వాడే మందుల ధరలను తగ్గించాలని కోరారు.

అసెంబ్లీలో రామనారాయణ

పోలీసు శాఖలో సిఐలకు డిఎస్పీలుగా ప్రమోషన్లు ఇవ్వడంలో అవకతవకలు జరుగుతున్నాయని రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు. బుధవారం ఉదయం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రామనారాయణరెడ్డి ఈ అంశం ప్రస్తావించారు. సిఐలకు డిఎస్పీ ప్రమోషన్ల విషయంలో డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ నిబంధనలు ఉల్లంఘించిందని, కొందరు సిఐలు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారని అందువల్ల అవకతవకలను సరిదిద్దాలని రామనారాయణరెడ్డి కోరారు.

సోమశిలకు 60 కోట్లు మంజూరు

సోమశిల ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం 60కోట్లు మంజూరు చేసిందని సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 17తేది సోమశిల అతిథి గృహంలో విలేఖరులతో మాట్లాడారు. మంజూరైన మొత్తంలో 30కోట్ల రూపాయలు భూసేకరణకు, 20కోట్లు పనులకు, 10 కోట్ల రూపాయలు సిబ్బంది జీతభత్యాలకు వ్యయం చేయనున్నట్లు వివరించారు. ఈ నిధులు వెచ్చించడం వల్ల 2003నాటికి ప్రాజెక్ట్‌లో నీటిని నిల్వ చేసే సామర్థ్యాన్ని 37.50 టిఎంసి నుండి 60టిఎంసిలకు పెంచవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు ఇటీవల విడుదల చేసిన 14కోట్ల రూపాయలు కలుపుకొని సకాలంలో ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయగలిగితే సోమశిల పరివాహక ప్రాంతంలో 2లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. సోమశిల ప్రాజెక్ట్ చరిత్రలో ఇప్పటి వరకు ఎప్పుడూ లేనట్లుగా ఈ యేడాది లక్షా 50వేల ఎకరాలకు రెండవ పంటకు నీరు అందిస్తున్నామన్నారు.

కనుపూరు కాల్వకు 9కోట్లా 50లక్షలు

కనుపూరు కాల్వ మరమ్మత్తు పనులకు ఎఐబిపి పథకం క్రింద 9కోట్ల 50లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ నిధులతో కాలువ మొదటి ఎనిమిది కిలోమీటర్ల పొడవునా బెడ్ లెవల్ నుండి రెండు అడుగుల లోతు చేసి, ఆ తర్వాత లైనింగ్ పనులు చేపడతారు. వేసవిలోనే ఈ పనులు పూర్తయ్యేలా చూసేందుకు రెండు వారాల్లో టెండర్లు పిలవమని నీటిపారుదల శాఖాధికారులకు సూచించినట్లు సమాచారమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు.

రంగడి బ్రహ్మోత్సవాలు

తల్పగిరి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు 23తేది నుండి ఏప్రిల్ 3తేది వరకు జరుగుతాయి. 24తేది శేష వాహనం, 25తేది హంసవాహన సేవ, 26తేది చంద్రప్రభ, 27తేది హనుమంత సేవ, 28తేది బంగారు గరుడసేవ జరుగుతాయి. 29తేది రంగడి కళ్యాణోత్సవం, 30తేది రథోత్సవం, 31తేది అశ్వవాహనోత్సవం, ఏప్రిల్ 1తేది పుణ్య కోటి విమానం, 2తేది దవనోత్సవం, 3తేది తెప్పోత్సవం జరుగుతాయి. ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు రంగడికి ఏకాంత సేవ, ఊంజల్ సేవలు నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి గుమ్మినేని ప్రభాకర్ చెప్పారు.

రేడియోకు గోపాలరావు నాటకం

జమీన్‌రైతు చిత్రసమీక్షకుడు గ్రిద్దలూరు గోపాలరావు రచించిన భక్తిరస ప్రధానమైన 'భక్తపురంధరదాసు' నాటకం రేడియో ప్రసారానికి ఎంపికైంది. 16, 17తేదిలలో ఈ నాటకాన్ని విజయవాడ రేడియో కేంద్రం ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ పి.గోపాలకృష్ణమూర్తి నెల్లూరులో రికార్డు చేశారు. ఈ నాటకంలో వైశేష గిరీశం, అక్కరాజు రఘురామయ్య, కాట్రాయపాటి రాజగోపాల్, డి.బసిరెడ్డి, పి.వి.కృష్ణారెడ్డి, గ్రిద్దలూరు గోపాలరావు, యం.చంద్రసేన పాల్గొన్నారు. నాటకానికి గ్రిద్దలూరు గోపాలరావు దర్శకత్వం వహించారు.

కొండబిట్రగుంట తిరునాళ్ళ

కొండబిట్రగుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు 23తేది నుండి 29తేది వరకు జరుగుతాయి. 26తేది రాత్రి గరుడసేవ, 27తేది తెప్పోత్సవం, 28తేది కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ బాధ్యతలు తీసుకొన్నాక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బీద రవిచంద్ర పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, బ్రహ్మోత్సవాలను సైతం ఘనంగా నిర్వహిస్తున్నాడు.

మరణాలు

నెల్లూరు తిప్పరాజు వారివీధికి చెందిన లేట్ కాసుఖిల వెంకోబరావు భార్య కనకదుర్గా బాయమ్మ (94) 15తేది మరణించారు. ఈమెకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు.

***

కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాపిరెడ్డిపాళెం వాసి కోడూరు సీతారామిరెడ్డి (72) 19తేది మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు.

పెద్ద దిక్కును కోల్పోయిన పై రెండు కుటుంబాల వారికి మా సానుభూతి.

నెల్లూరు బజారు

జీలకర మషూరి

పాతవి	రూ. 9,500/-
కొత్తవి	రూ. 6,800/-
బుడ్డలు	రూ. 4,500/-
టి.145 పుట్టి	రూ. 4,200/-
1001 పుట్టి	రూ. 4,100/-
బంగారు సవర (8 గ్రా.లు)	రూ. 3,752/-
వెండి 10 గ్రా.	రూ.83/-

బందిపోట్లు

2వ పేజీలో కొరవ

జనం ధైర్యంగా బ్రతుకుతారు. దారి దోపిడీ సంఘటనలు ప్రజలలో ఒక విధమైన భయానక పరిస్థితి కల్పిస్తున్నాయి. శివార్లలో నివసించేవారు, పల్లెటూళ్ల ప్రజలు, రోడ్డు ప్రక్క ఇళ్లు కల్గిన వారు రాత్రి పూట నిద్ర పోవడం అసంభవం. వారి భయం అనుభవిస్తే తప్ప అర్థం కాదు. ఎస్పీ గారు ఎంత త్వరగా ఈ బందిపోట్లను పట్టుకోగల్గితే అంతగా జనానికి మేలు చేసిన వారౌతారు.

A.P.R.J.C. & POLYTECHNIC కు
2001 సం.లో APRJCలో 100 లోపల 13 ర్యాంకులు సాధించిన సంస్థ.
(ర్యాంకులు: 1, 8, 10, 14, 17, 25, 38, 47, 48, 55, 75, 84, 100)
అడ్మిషన్లు జరుగుచున్నవి
30.03.2002 నుండి మొదటి బ్యాచ్ ప్రారంభం.
03.04.2002 నుండి రెండవ బ్యాచ్ ప్రారంభం.
శ్రీ నేతాజీ (M.S.R.) కోచింగ్ సెంటర్
Opp : విజయమహల్, నెల్లూరు - 2
ఫోన్స్: 329470, 328824

21.3.2002 తేది నూతనంగా ప్రారంభించబడినది
దేవి ఆక్షన్ హాల్
శాంతి స్వీట్స్ దగ్గర, విజయమహల్ సెంటర్, నెల్లూరు, ఫోన్: 328243
ప్రతి ఆదివారం సా. 4.10 గంటలకు A to Z ఆర్టికల్స్ అతి తక్కువ ధరలకు ఆక్షన్ వేయబడును.
గమనిక : ప్రతిరోజు ఏ వస్తువులైన కొనదలచిన, అమ్మదలచిన వారు ఉదయం 9.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు ఆఫీసులో సంప్రదించగలరు.

జిల్లావార్తలు

5వ పేజీ తొరవ

ధికారి లంచాలు మొక్కి వాటిని ధారాధత్తం చేయడం ఘోరం. జిల్లా ఉన్నతాధికార్లు ఈ వ్యవహారాన్ని పరిశీలించాల్సి వుంది.

కండలేరు డ్యామ్‌లో జోరందుకున్న జూదం

కండలేరు డ్యామ్‌లో జూదం జోరందుకొంది. డ్యామ్‌లో పనిచేసే వుద్యోగులు, తరతమ భేదం లేకుండాజూదాన్ని పెంచిపోషిస్తున్నారు. పదిగంటలకు వచ్చే వుద్యోగులు అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకం చేసి వెనువెంటనే చతుర్ముఖ పారాయణంలో దిగిపోతున్నారు. చిన్న పెద్ద ఉద్యోగులు, కాంట్రాక్టర్లు కలసి నిత్యం వేలాది రూపాయలు మేర జూదం ఆడుతున్నారు. కొంత మంది పోలీసులు సైతం ఆటలో పాలు పంచుకొంటుండడం వల్ల ఈ జూదానికి అడ్డూ ఆపులేకుండా పోయింది. సోమశిల ఎస్ఐ, పోలీసు వున్నతాధికార్లు ఈ విషయాన్ని పరిశీలించి సరిదిద్దకపోతే ఎన్నో కుటుంబాలు కుప్పకూలి పోవడం ఖాయం.

బియ్యం అమ్ముకొంటున్న కొత్తకోడూరు డీలరు

తోటపల్లిగూడూరు మండలం కొత్తకోడూరు గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బహిరంగంగానే బియ్యంఅమ్ముకొంటున్నాడు. పనికి ఆహారం క్రింద వచ్చిన బియ్యం రాత్రికి రాత్రి దాచేస్తున్నాడని గ్రామస్తులు గొల్లుమంటున్నారు. విజిలెన్సు అధికారులు ఈ డీలర్‌పై కన్నేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఇటీవల ఇందుకూరుపేట స్టాకు పాయింటు వద్ద ఈ డీలరు అక్కడి గుమస్తాను తన్నడానికి మీదకు దూకి వీరంగం చేశాడట.

సంగంలో ఉచిత వైద్య శిబిరం

సంగంలో 17తేది హరిజనవాడలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. సంగం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ ఐ.వి.కృష్ణారెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్, పి.మన్మోహన్ రెడ్డి, ఎ.స్వరూప్‌రెడ్డి, కె.అంకిరెడ్డి, కె.జయమ్మ, కె.శ్రీవాణి, ఎన్.దశరథ రామయ్య, కె.వెంకటేశ్వర్లు, ఇ.వి.కృష్ణారెడ్డి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటయ్యింది. సంగం సర్పంచ్ కె.వి.కరుణాకరరెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, కె.వి.శేషయ్య తదితరులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

నెంబర్లాటకు నిలయం పొదలకూరు

పొదలకూరు పట్టణంలో ఇటీవల కాలంలో మళ్లీ నెంబర్లాట జోరందుకొంది. ఈ నెంబర్ల పందాలలో నిత్యం వేలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. వచ్చే పోయే భారీవాహనాల నెంబర్ల ప్లేట్లలు వున్న నెంబర్ల ఆధారంగా ఈ ఆటను ఆడుతున్నారు. ఈ పందెంలో పాల్గొన్నవారు ఒకటి నుంచి తొమ్మిదిలోగా ఒక్కొక్కరు ఒక్కో అంకెను కోరుకుంటారు. వారు నిర్ణయించుకొన్న సెంటర్ మీదుగా వచ్చే పోయే వాహనాలకు తాము ఎంచుకొన్న నెంబర్లు వున్నాయో లేదో పరిశీలిస్తారు. కోరుకున్న నెంబర్ వున్న వారు ఒక పాయింట్‌ను పేపర్ మీద వ్రాసుకుంటారు. ఈ పాయింట్లలో ఎవరైతే ముందుగా తాము లక్ష్యంగా పెట్టుకొన్న టార్గెట్‌ను చేరుకుంటారో వారిని విజేతగా భావిస్తారు. పెట్టుకున్న పందాన్ని బట్టి మొత్తాన్ని ఓడినవారు విజేతకు అందజేస్తారు. బంకుల వద్ద, టీ అంగళ్ల వద్ద రహస్యంగా ఎవరూ గుర్తించలేని విధంగా ఈ ఆట ఆడుతుంటారు. చిన్నకాగితం, పెన్ జేబులో ఉంచుకొని వాహనం వచ్చినప్పుడు నెంబర్ నోట్ చేసుకుని మళ్లీ వెంటనే కాగితం, పెన్ జేబులో పెట్టుకొని ఏమీ తెలియనట్లు యితర విషయాలు మాట్లాడుకుంటూ అతి రహస్యంగా ఎవరూ కనుక్కోని విధంగా వ్యవహరిస్తుంటారు. వ్యసనంగా మారిపోయిన ఈ ఆటను పోలీసులు నియంత్రించాల్సి వుంది.

జొన్నవాడలో ఇద్దరు భక్తుల మృతి

కన్నబిడ్డల ప్రేమ కరువై ఒక వృద్ధురాలు, కొడుకుకి శాంతి చేయించాలని ఒక తండ్రి జొన్నవాడకు వచ్చి పెన్నానదిలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. స్థానికుల కథనం మేరకు కలువాయి మండలం వెదనపర్తి గ్రామానికి చెందిన కొమ్మి శ్రీనివాసులు (27) తన 5నెలల కుమారుడికి శాంతి చేయించాలని కుటుంబ సభ్యులతో కలసి శనివారం జొన్నవాడకు వచ్చారు. ఆదివారం ఉదయాన్నే 5.50కి పూజారి, శ్రీనివాసులును స్నానం చేసి రమ్మని పురమాయించగా ఆ చీకట్లో కనపడక సుడిగుండంలోకి దిగడంతో మరణించాడు. అలాగే కోవూరు మండలం పాటూరుకి చెందిన ఒక వృద్ధురాలు కుటుంబ సభ్యులు ఆదరించకపోవడంతో జీవితంపై విరక్తి చెంది పెన్నలోకి దూకి ఆత్మహత్య చేసుకొంది. భక్తితో అమ్మవారిని సేవించను వచ్చి స్నానానికి వెళ్లి పెన్నలో మునిగి మరణించిన సంఘటనలు జొన్నవాడలో ఎక్కువయ్యాయి. నదిలో సుడిగుండాలు వున్నాయన్న సూచిక బోర్డులు సైతం ఏర్పాటు చేసే తీరిక ఆలయ పాలక వర్గానికి లేదు. ప్రమాదం జరిగిన తర్వాత పాలక మండలి హడావుడి పడి శ్రీనివాసులు మరణించిన తర్వాత జనరేటర్ రూమ్‌లో వున్న సూచిక బోర్డును తెచ్చిపెట్టారు. భక్తులు స్నానాలు చేసే చోట లైట్లు లేకపోవడంతో చీకట్లో ఏమి ఎక్కడ వుందో అర్థం కాని పరిస్థితి నెలకొనివుంది. కనీసం ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కామాక్షితాయి సన్నిధికి వచ్చే భక్తులకు సరైన రక్షణ ఏర్పాట్లు చేయక పోతేభక్తులు పెన్నలోని సుడిగుండాల్లో పడి ప్రాణాలు కోల్పోతూనే వుంటారు.

పనికి ఆహార పథకంలో కొత్తపనులు లేవు!

జిల్లాలో పనికి ఆహార పథకం క్రింద కొత్తగా పనులు చేపట్టవద్దని జిల్లా కలెక్టర్ అనంతరాము ఆదేశించారు. 13తేది గోల్డన్ జూబ్లీ హాల్‌లో జరిగిన అధికార్ల సమావేశంలో పనికి ఆహార పథకంపై పనులపై పలు సూచనలిచ్చారు. గ్రామంలో చేపట్టిన పనులను అదే గ్రామంలోని చౌక ధరల డిపోల్లో బియ్యం నిల్వలను బట్టి అధికార్ల సూచనలమేరకు చేపట్టాలి. 70శాతం పైగా జరిగిన పనులకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పరిపాలనా సాంకేతిక ఆమోదం వున్న పనులను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలన్నారు. చెక్ మెజర్‌మెంట్, రికార్డింగ్ చేయని పనులకు బియ్యంగాని, కూపన్లుగాని ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. పని లిక్కలు, అకౌంట్ సక్రమంగా నిర్వహించాలని, చౌక దుకాణాల వారీగా, మండలాల వారీగా పనికి ఆహార పథకం పనుల పూర్తి వివరాలను సేకరించి జాబితా అందచేయాలని అధికారులను ఆదేశించారు. జరుగుతున్న పనులపై స్పెషల్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.రావత్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ జగన్మోహన్, జడ్పీ సిఇఓ వెంకటేశ్వర్లు ఇతర అధికార్లు పాల్గొన్నారు.

భారీవర్ష బాధితులకు ప్రభుత్వ సాయం!

జనవరి నెలలో జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొనే చర్యల్లో భాగంగా సహాయం చేయ నిశ్చయించిందని సమాచారమంత్రి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. మంత్రి హైదరాబాద్ నుంచి 13తేది ఫోనులో మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేస్తామన్నారు. అర్హత గల రైతులు ఇన్సూరెన్స్ క్లెయిం చేసుకోవచ్చని, బ్యాంకులలో తీసుకొన్న రుణాలు రీ షెడ్యూల్ చేస్తారని చెప్పారు. ఈ మేరకు తాను ప్రభుత్వ సహాయ పునరావాస కమిషనర్ రోశయ్యతో మాట్లాడగా ఆయన ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి వివరించారు.

పాతధరకే యూరియా

నెల్లూరు సుబేదారుపేటలోని ది సింహపురి మ్యూచువల్లీ ఎయిడెడ్ మల్టీ పర్పస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌లో పాత ధరకు కొనుగోలు చేసిన యూరియా వుందట. ఇటీవల ప్రభుత్వం యూరియా ధరలు పెంచినా తమ వద్ద వున్న యూరియాను పాత ధరకే ఇస్తామంటున్నారు సొసైటీ అధ్యక్షుడు తలమంచి సురేష్‌కుమార్‌రెడ్డి. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొంటే మంచిది.

బాధ్యత

మొదటి పేజీలో తొరవ

తెల్చి పారేసి, వేరొక అంశంలోకి వెళ్లిపోయారు.

ఇటీవలి కాలంలో అసెంబ్లీలో ప్రస్తావనకు వచ్చే ప్రతి అంశానికి ఇదే గతి పడుతున్నది. మెక్‌డోల్ కంపెనీ పట్ల బ్రాంది సీసాల కొనుగోలులో చూపిన ప్రత్యేక ప్రేమ; జేగురుపాడు, స్పెక్ట్రం విద్యుత్ కర్మాగారాలకు కోట్లాది



గూడూరు బిట్రా రామిగోవిల్ మేనకోడలు లహరి, ప్రశాంతిల వివాహం 27 తేదీ గూడూరులో జరిగింది.

రూపాయల అదనపు చెల్లింపులు, కరెంట్ ఛార్జీల పెంపకంలో అనుసరిస్తున్న అవకతవక ధోరణి, గోపాల మిత్ర పథకం పేరిట పశువుల శాఖలో చేసిన కోట్లాది రూపాయల స్వాహా వంటి వివాదాల న్నిటిలో ప్రతిపక్షాలు కొండంత రాగం తీసి చివరన తుమ్మెద పదం పాడినట్లు వదిలి వేశాయి. ఒక్క దానిపైన కూడా విచారణ కాని, కనీసం ఫైళ్ల పరిశీలన కాని జరగలేదు. ముఖ్యమంత్రి సమాధానాలతోనే విమర్శలు ముగిసి పోతున్నాయి. ప్రభుత్వం కూడా తనకు సచ్చని అంశం ఏది ప్రస్తావనకు వచ్చినా ప్రతిపక్షం ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం, మార్షల్స్‌ను పిల్చి ఎత్తి బయట పారేయడం, తమకున్న మెజారిటీతో క్లోజర్ మోషన్ ప్రవేశపెట్టి చర్చకు ముగింపు పలకడం వంటి నియంతృత్వ పోకడలతో విమర్శలను అణిచి వేస్తున్నది.

అసెంబ్లీ లోపల చర్చకు వచ్చే అంశాలకు సరైన ముగింపు వచ్చినప్పుడు ఆ చర్చలకు సార్థకత వుంటుంది. కేవలం చర్చ కోసం చర్చ అన్నట్లు అలసత్వం చూపితే ప్రభుత్వాల దోపిడీకి, తప్పులకు, స్వాహాలకు అంతు పంతు వుండవు. కాని దురదృష్టవశాత్తు మన ప్రతిపక్ష పార్టీలు తమ బాధ్యతను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమౌతున్నాయి. ముఖ్యమంత్రికి ఈ పద్ధతి బాగా నచ్చుతున్నది.

కోర్టు ప్రశ్నలతో

మొదటి పేజీలో తొరవ

తర్వాత ఆమె వేసుకున్న వస్త్రాలను పోలీసుకు ఇవ్వకుండా తగలబెట్టడంలో ఆస్పత్రి డాక్టర్ల ఉద్దేశ్యం ఏమిటి; సిద్ధార్థ రెడ్డికి జైలులో, కస్టడీలో అంతటి రాచ మర్యాదలు ఎందుకు జరిపారు; ఆమె చావుకు సంబంధించి పోలీసు కమిషనర్, డిజిపిలు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేయడంలో భావం ఏమిటి; ఆమె పోస్ట్ మార్టం సమయంలో తీసిన ఫోటోలను పోలీసులు ఎందుకు స్వాధీనం చేసుకున్నారు; మునుస్వామి నివేదికపై పరిశీలనకు నియమితులైన నిపుణులు పోస్ట్ మార్టం రిపోర్టు కంటె పోలీసుల తప్పులు సమర్థించడానికి ఎందుకు ప్రయత్నం చేశారు వంటి ప్రశ్నలు తూటాపోటుల వలె తగులుతుంటే సమాధానం చెప్పలేక వుక్కిరి బిక్కిరై పోతున్నారు అందరు. న్యాయమూర్తులు దిన్ని ఇంత నిశితంగా పరిశీలించడం ప్రభుత్వానికి, పోలీసులకు మింగుడు పడడం లేదు.

ప్రత్యూష మరణంలో చెలరేగుతున్న వదంతులలో నిజమెంతో ఎవరికీ తెలియదు. ఒక సీనియర్ మంత్రి కుమారుడి దుశ్చర్య ఆమె మరణానికి దారి తీసిందన్నది పెద్ద అనుమానం. దానికి తగినట్లే ఈ సంఘటన తర్వాత ఆ మంత్రి కుమారుడిని హైదరాబాద్ నుంచి హడావుడిగా పూనా నగరానికి పంపి వేశారు. పోలీసుల ధోరణి, కేర్ ఆస్పత్రి డాక్టర్ల పోకడలు ఈ వదంతులను మరింత బలపరుస్తున్నాయి. హైకోర్టు జోక్యం లేకుండా వుండి వుంటే ఈ పాటికి ఈ కేసుకు పాతర వేసి వుండేది ప్రభుత్వం. సరసరావుపేట బాంబుల కేసునే భూస్థాపితం చేసిన నేతలకు ఒక సినిమా నటి మరణం పెద్ద లెక్క లోనిది కాదు. ఇప్పుడు ఎటూ పాలుపోని పరిస్థితి. కోర్టు ఏ ఉత్తర్వులు ఇస్తుందో తెలియదు. ఒక వేళ న్యాయమూర్తులు కూడా తమ తుది తీర్పులో ప్రభుత్వ లోపాయికారీ లాలూచీతనం వుందని తేల్చితే ప్రభుత్వం పరువు పోతుంది. ఆ పరిస్థితి ఎర్పడకుండా చూడడానికి న్యాయనిపుణులందరూ తలలు బ్రద్దలు కొట్టుకుని మరీ అధ్యయనం చేస్తున్నారు.

దినపత్రికల వార్తా కథనాలతోనే ఈ కేసు పట్ల ప్రజలలో విపరీతమైన ఆసక్తి చెలరేగి వుండింది. ఇప్పుడు కోర్టులో ప్రతిరోజు పసందైన వాదనలు, వ్యాఖ్యలు వెలికి వస్తుండడంతో జనం ఎంతో నిశితంగా పరిశీలిస్తున్నారు. మహిళల్లో ఈ కుతూహలం మరీ జాస్తిగా వుంది. దానితో ముఖ్యమంత్రికి కూడా ఇరకాటంగా వుంది. ఎవరి కోసమో తన ప్రతిష్ఠను బలి చేసుకునే అవివేకి కాదాయన. ఒక మహిళను తన మంత్రి వర్గ సభ్యులలో ఒకరు అన్యాయంగా చంపారన్న అభిప్రాయం ప్రజలలో కల్గితే దాని ప్రభావం తన మీద పడుతుందన్న భయం కల్గుతున్నది ఆయనలో. కోర్టులో ఇదే ప్రకారం విచారణ మరి ఒకటి రెండు రోజులు కొనసాగితే మాత్రం సాక్షాత్తు చంద్రబాబు నాయుడు గారే తనంతట తానుగా ఈ చావుకు బాధ్యులైన వారిని బయటపెట్టి, తాను ప్రక్కకు తప్పుకుంటాడనడంలో ఆశ్చర్యం ఏదీ లేదు.

అయితే కేవలం కోర్టు వాదనలతో నేర సంఘటనలోని నిజా నిజాలు బయటపడే అవకాశం ఎంత మాత్రం లేదు. నిజాయితీపరులైన అధికారుల నేతృత్వంలో సమగ్ర నేరపరిశోధన జరిపితే తప్ప అది సాధ్యం కాదు. ఆ నిజాయితీ పరులను వెతికి తీసుకరాగల్గినవారెవరన్నది ప్రశ్న. జానపద సినిమాలలో గులేబకావలి పువ్వు తెచ్చిన వీర రాకుమారుడి వంటి వాడెవడైనా దొరికితే తప్ప సిబిసిఐడి విభాగంలో నీతిపరుడైన ఐపిఎస్ అధికారిని కనిపెట్టడం అలవయ్యే పని కాదు.

ఆగ్నేయ దోషాలతో స్త్రీలకు వ్యాధులు!

* నాలుగు నెలలైంది ఇల్లు కట్టి. అప్పటి నుంచి సమస్యల నుండి తేరుకోలేక పోతున్నాం. పైగా నాకతీవ్ర అనారోగ్యం వచ్చింది?

ఐ. శకుంతలమ్మ రేణిగుంట

అమ్మా! బాధపడకు ఆగ్నేయ దోషాలు స్త్రీ వ్యాధుల్ని కలిగిస్తాయి. వాయువ్య దోషాలు మానసిక వత్తిడుల్ని కలిగిస్తాయి. ఆ రెండు వైపులా దృష్టిసారించి చూడండి.

* శక్తియంత్రం మహిమ ఏమిటి? వివరాలు తెలియజేయండి!

డి.బిందుమాధవి నెల్లూరు

మీ ఉత్తరం చదివాను. సూక్ష్మమైన దుష్టశక్తుల్ని ఇంట్లో నుంచి తరిమివేయడమేగాక, మానసిక రోగులైన భర్తల రాక్షసత్వాన్ని నియంత్రిస్తుంది శక్తి యంత్రం! శాడిజం, హింసా ప్రవృత్తి మానసిక స్థితి. అందువల్ల యంత్రప్రతిష్ట తోబాటు ప్రసిద్ధుడైన సైక్రియాటిస్ట్‌కు చూపించడం కూడా చేయాలి. సైక్రియాటిస్ట్ దగ్గర చూపించుకోవడానికి చాలా మంది మొగుళ్లు (యముళ్లు) వెనుకాడతారు. అందువల్ల 'శక్తి' యంత్ర ప్రతిష్ఠ కొంతకు కొంత మేలు.

* మా ఇంటి ప్లాను, రాశి చక్రం పంపిస్తున్నాను. మీ సమాధానం కోసం ఎదురుచూస్తున్నారు.

గంగాభొట్ల శ్రీనివాసరావు సంగం

అభిమాన పూర్వకమైన మీ ఉత్తరం అందింది. తల్లిదండ్రుల పట్ల మీకున్న భక్తి విశ్వాసాలకు నా అభినందనలు. స్వాతి నక్షత్రయుక్తమైన మీ జీవితం త్వరలో మలుపులు తిరుగుతుంది. అయితే ఇంట్లోని అనేక వాస్తు దోషాలు మీ పరిస్థితిని అతలాకుతలం చేశాయి.

* అద్వితీయ శివభక్తుడైన రావణుడు ఘోరంగా ఓడిపోయాడు. అతని భక్తి పని చేయలేదా? లంకావాస్తు బాగోలేదా?

బి.ప్రమీలారాణి వాయల్పాడు

రావణుడు నిస్సందేహంగా మహా శివభక్తుడే! అయితే అతని క్రూరత్వం, స్త్రీలపట్ల అతడు ప్రయోగించిన 'మానసిక హింస' అతన్ని దేవదేవుడి చేతనే సంహరింపజేసింది. వాస్తు రీత్యా చూసినా 'లంకావాస్తు' అస్తవ్యస్తం. రావణుని తండ్రి, తాతలు గాని సోదరులుకాని ఎప్పుడూ సుఖపడింది లేదు లంకలో. అందుకు వాస్తు చాలా వరకు కారణం.

* మా యింటి చుట్టూ నీళ్లు వుంటాయి. అది ఊట నీరు - ఈ మధ్య మత్స్యయంత్రం ప్రతిష్ఠించబోను. అయినా పరిస్థితి మారలేదు!

జె.చంద్రశేఖరరావు హైదరాబాద్

మీ ఉత్తరం చదివాను - మీరు 'కూర్మ' యంత్రాన్ని ప్రతిష్ఠించుకోవాలి. మీ పరిస్థితులకు 'మత్స్య యంత్రం' పరిష్కారం కాజాలదు.

* శ్రీకృష్ణదేవరాయల్ని తిమ్మరుసు అనేక మార్లు రక్షించి సింహాసనం అధిష్ఠింపజేశాడు కదా? అయితే మీరు బాలరాయల హత్యకు ముఖ్యకారకుడు తిమ్మరుసని 'జమీన్‌రైతు'లో రాశారేమిటి?

ఎ. ప్రసన్నలక్ష్మి విశాఖపట్నం

హంపి విజయనగరాన్ని గురించి రాస్తూ అట్లారాశాను. తిమ్మరుసుకు రాజ్యక్షేమం ముఖ్యం - వ్యక్తులు కాదు - రాయలు మరణస్థితిలో వున్నాడు - బాలరాయల్ని గద్దెకెక్కించినా దాయాదులు ఊరుకోరు. అంచేత సమర్థుడైన అచ్యుత రాయలవైపు తిరిగాడు తిమ్మరసు. నాగమనాయకాదులతో కుట్రదారుడు తిమ్మరుసు. ద్రోహానికి ఫలితం కూడా అనుభవించాడు. అవసాన దశ 'దరిద్రం'తో గడిచిపోయింది.

* మా ఇంట్లో ఈశాన్యపు గదిలో ఈశాన్యంలో మందిరం నిర్మించాము. మిద్దెపైన ఈశాన్యంలో 'సింబెక్స్' ట్యాంకు పెట్టాము. ఇవి కరక్టేనా?

కె.వి. ప్రద్యుమ్నరావు బెంగుళూరు

ఈశాన్యపు గదిలో మండపం పశ్చిమం వైపు దేవుడు తూర్పు చూసేలా నిర్మించాలి. 'సింబెక్స్ ట్యాంకు' నైరుతికి మార్చండి.

* వాస్తు గొప్పా? జ్యోతిష్యమా?

పి.లీలాశైలజ తిరుపతి

వాస్తు 'మస్తు' ప్రభావం చూపిస్తుంది. జ్యోతిషం 'అస్తు' 'అస్తు' అంటుంది. అంచేత దొందూ, దొందే!

* ఈశాన్యం బాల్కనీ పెరిగింది. ఆగ్నేయంలో పిల్లర్ బాల్కనీ వుంది. ప్లాను పంపిస్తున్నాను.

ఆర్.వి.ప్రవీణ్‌కుమార్ గూడూరు

ఏ దిక్కు కూడా పెరగడం మంచిది కాదు. ఈశాన్యం ప్రభావాలు అర్జెంటుగా కలుగుతాయి.

* పంచసంస్కారాలంటారు అవి ఏమిటి? నా రాశి అధిపతి గురుడు. నేనే వృక్షాన్ని పూజించాలి?

వి.రాజేశ్వరరావు రాజమండ్రి

నిషేకం, సీమంతం, పుంసవనం, జాతకర్మ, నామకరణం ఇవి పంచ సంస్కారాలు. గురు రాశికి పూజ్యస్థానం 'అశ్వత్థం'. మీరు అశ్వత్థాన్ని పూజించండి!

దొంగ బేరం

5వ పేజీలో కొరవ

వహించి మాట్లాడారు. ఆత్మకూరులో పుట్టి అమెరికాలో పేరుగాంచిన గుండె వైద్యుడు రామకృష్ణారెడ్డి ప్రతి ఆరు నెలలకొకసారి ఉచిత సేవలు అందించను సొంత ఖర్చులతో పుట్టపర్తికి వస్తారన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన స్వంత ప్రాంత వాసులకు వైద్య సేవలు అందించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. భవిష్యత్తులోనూ ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయమని సలహా ఇచ్చారు. ఎమ్పి రాజేశ్వరమ్మ మాట్లాడుతూ పెద్ద డాక్టర్లు పాల్గొన్న ఈ వైద్య శిబిరానికి తాను రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. డాక్టర్లు శ్రీనివాసరాజు, అశోక్, జి.వి.ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, ఆదిశేషయ్య తదితరులు శిబిరంలో వైద్య సేవలందించారు. చక్కని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మరోసారి ఆత్మకూరు ప్రజలు తనకు రుణపడేలా చేసిన ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సుందర రామిరెడ్డి అభినందనీయుడు.

ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం!

సంగం ఇరిగేషన్ కార్యాలయంలో అధికారుల ఇష్టారాజ్యం కొనసాగుతూంది. ప్రభుత్వ సొమ్మును కాపాడాల్సిన అధికారులే దుర్వినియోగానికి సహకరిస్తున్నారు. సంగం ఇరిగేషన్ కార్యాలయంలో రైట్ అండర్ స్లూయిస్ వద్ద ముగ్గురు లస్కర్లు నివాసం ఉండాల్సి వుంది. ఇక్కడ లస్కర్లకు నివాస గృహాలు కూడా వున్నాయి. అయితే ఏ రోజు ఈ ఇళ్లలో లస్కర్లు నివాసమున్న దాఖలాలు లేవు. వీరు పెన్నా ప్రవాహం సమయంలో అప్రమత్తమై వాహన రాకపోకలను అదుపు చేస్తూ నాన్‌డెల్టాకు (కనుపూరు కెనాల్ రైతులకు) సాగునీరు విడుదల చేయాల్సి వుంది. అయితే లస్కర్లు సంగంలో నివాసముంటున్నారు. ఒక లస్కర్ మాత్రం ఆనకట్ట వద్ద ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఉంటున్నాడు. మిగతా ఇద్దరు అధికారుల అండదండలతో నిత్యం సంగంలో వుంటూ ప్రతి నెల హెచ్‌ఆర్ఏ డ్రా చేయటం జరుగుతూంది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం క్వార్టర్స్‌లో ఉంటున్న ఉద్యోగికి హెచ్‌ఆర్ఏ ఇవ్వకూడదు. వీరికి నివాస గృహాలుండగా వాటిని గాలికి వదిలివేసి సంగంలో జల్సాగా తిరుగుతూ సంవత్సరానికి 21వేల రూపాయలు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం రైట్ అండర్ స్లూయిస్ వద్ద క్వార్టర్స్ మరమ్మత్తులకు మూడు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. అక్కడ నివాసముండాలని ఆదేశించారు. అయినా ఖాతరు చేయని



నెల్లూరు, బృందావనంలో టీష్టి నర్సింగ్ హోమ్‌ను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ ఎస్.ఎం. బోస్, ప్రక్కన నర్సింగ్ హోమ్ అధినేతలు డాక్టర్లు ఎస్. లోకనాథం, ఎస్. సుమతిలున్నారు.

లస్కర్లు స్వేచ్ఛగా ప్రతినెల హెచ్‌ఆర్ఏ డ్రా చేస్తూ విధి నిర్వహణకు పంగనామం పెడుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నాన్‌డెల్టా రైతులకు ఉపయోగపడేలస్కర్లు స్థానికంగా నివాసం వుండే ఏర్పాట్లు చేసి, హెచ్‌ఆర్ఏను నిలిపి వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

మంచిపనిచేసిన ఎస్ఐ

ఏడాదిన్నర క్రితం తల్లి ఒడి నుండి తప్పిపోయిన ఓ బాలుడ్ని సంగం ఎస్ఐ కాపాడి అతని తల్లికి అప్పజెప్పారు విజయనగరంకు చెందిన గురునాథం, ఏడుకొండలమ్మలకు ఇద్దరు సంతానం. ఒకరు చిన్నితల్లి, మరొకరు చరణ్. ఏడాదిన్నర క్రితం చరణ్ స్కూలుకు వెళ్లనని మొరాయించటంతో తల్లి దండించింది. దీంతో చరణ్ ఇంటి నుంచి చెప్పాపెట్టకుండా నెల్లూరు వచ్చి చిక్కిన రైలెక్కి విజయవాడకు చేరుకున్నాడు. అక్కడ బాతుల వ్యాపారస్తుడు శ్రీనివాసులు చరణ్‌ను చేరదీసి వెట్టిచాకిరి చేయిస్తూ బాతులతో సహా సంగం మండలంలోని చెన్నవరప్పాడు గ్రామంకు చేరాడు. అక్కడ పేట సుధాకర్ విషయం తెలుసుకొని సంగం పోలీసులకు తెలియజేయగా ఎస్ఐ విజయ భాస్కర్‌రావు మంగళవారం తల్లి ఏడుకొండలమ్మను సంగం స్టేషన్‌కు రప్పించి చరణ్‌ను అప్పజెప్పాడు. ఎస్ఐ చేసిన మంచి పనిని పలువురు అభినందించారు.

తోటపల్లిగూడూరు సబ్‌స్టేషన్ వద్ద ధర్నా

తోటపల్లిగూడూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం అఖిలపక్ష రైతు పరిరక్షణ సమితి నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. 16 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని, మోటర్లు బిగించరాదని అన్ని పార్టీల నాయకులు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి రైతుల పక్షంగా జైలుకు వెళ్లడంలో ముందు వరసలో వుంటానని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జక్కా వెంకయ్య రైతు సమస్యలపై త్వరలో జిల్లా బంద్‌కు పిలుపిస్తామన్నారు. బిజెపి నేత నన్నపురెడ్డి సురేష్‌రెడ్డి దెబ్బతిన్న రొయ్యల సాగు రైతాంగానికి రాయితీలు ప్రకటించాలన్నారు. యువజన కాంగ్రెస్ నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రసంగానికి రైతులు చప్పట్లు చరిచారు. రైతులను సమీకరించడంలో బిజెపి మండలంలో తన పట్టునిల్పుకొంది. కేవలం ఓట్ల కోసం కాకుండా విద్యుత్ సమస్యల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తున్నామని రైతులకు వివరించడంలో సురేష్‌రెడ్డి సఫలుడయ్యాడు. ఈ ధర్నాలో వేదిక నాయకులు చంద్రరాజగోపాల్, చిట్టేటి రమణారెడ్డి, గంగపట్నం రమణయ్య, వేగూరు శ్రీనివాసులు, జెనర్ధి, హరగోపాల్, విజయసేనారెడ్డి, వాడా వేణుగోపాలరెడ్డి, గునుపాటి ప్రతాప్‌రెడ్డి, గూడూరు వెంకయ్య, టంగుటూరు సోదరులు వివిధ గ్రామాల రైతాంగం, మహిళలు పాల్గొన్నారు.

కోడూరు చెరువులో నీళ్లు లేవు

దాదాపు ఏడు వేల ఎకరాల పరిధిలోని రైతాంగానికి ఉపయోగపడే కోడూరు - ఉడూరు జాయింట్ చెరువు అరగాణిలో సైతం నీళ్లు నిలువ చేయలేని దుస్థితిలో వుంది. ఈ చెరువు ఆక్రమణ బారిన పడటానికి కారకుడు సాక్షాత్తు మాచర్లవారి పాళెం నీటి సంఘం అధ్యక్షుడే. ఆయన అప్పిచెరువు ఆక్రమించి తన పొలాలకు అనుగుణంగా చెరువులో రోడ్డునిర్మించుకొని నిధులు దుర్వినియోగం చేశారు. అవసరం లేని కాల్వను ఏర్పాటు చేసి వెడల్పు చేయడంతో కోడూరు - ఉడూరు రైతాంగానికి కావలసిన నీళ్లు చెరువుకు రాకుండా వృధాగా సముద్రం పాలవుతున్నాయి. ఆయన నీటి సంఘ పరిరక్షణలో చేసిన పనులకు సైతం ఇరిగేషన్ అధికారులకు నివేదికలు ఇవ్వమని విజిలెన్సు అధికారులు తెల్పినట్లు రైతులు చెబున్నారు. తమ చెరువుకు నీళ్లు మళ్లించాలన్న ఉద్దేశ్యంతో కాల్వకు కొంత అడ్డం వేసినట్లు వారు తెల్పారు. అయితే ఇబ్బందులు పెద్దగాలేని రైతాంగాన్ని ఎక్కడోలి అనవసర రాద్ధాంతాలు చేయడాన్ని వారు నిశితంగా విమర్శించారు. రైతుల ప్రయోజనం కొరకు కాల్వలు త్రవ్వాలి తప్ప అవసరంలేని డైన్లు నిర్మించి నిధులు వృధా చేస్తున్న నీటి సంఘ అధ్యక్షుని పని తీరును వారు దుయ్యబడుతున్నారు. ఆదాయం వచ్చే ప్రతి పనిలో 70-30 శాతం నిష్పత్తిలో లాభపడే నీటి సంఘ అధ్యక్షులు రైతు ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం లేదా? కోడూరు చెరువు ఆక్రమణలపై జిల్లా ఉన్నతాధికార్లు పూర్తి విచారణ జరిపితే బాగుంటుంది.

వాస్తు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

వాస్తు సందేహాలకు పాయసం సుబ్రహ్మణ్య మహర్షి పత్రికాముఖంగా సమాధానాలిస్తారు. ప్రశ్నలు పంపవలసిన చిరునామా -

ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి,
26-1-100/4, 4వలైన్,
గాయత్రినగర్, నెల్లూరు-524 004

మాఫియాగూట్లో మోనికా!

తెలుగులో రెండు, మూడు చిత్రాల్లో నటించిన మోనికా బేడీ ఇక్కడ అవకాశాలు లేక బాలీవుడ్‌కు వెళ్లి స్థిరపడింది. అక్కడా అవకాశాలు అంది రాక పోవడంతో ముంబాయి మాఫియా

వెతుకుతున్న పోలీసులు

ముఠాలతో సంబంధం పెట్టుకొంది. దుబాయ్‌లో అండర్‌వరల్డ్ గ్యాంగ్‌స్టర్ అబూసలీంను అరెస్ట్ చేసినప్పుడు మోనికాబేడి అతని రూములో వున్నా తెలివిగా తప్పించుకొంది. ఫొటియా పేరుతో నకిలీ పాస్‌పోర్ట్ సంపాదించి మోనికా దుబాయ్‌కు వెళ్లినట్లు పోలీసు దర్యాప్తులో వెల్లడయ్యింది. భోపాల్ పాస్‌పోర్ట్ కార్యాలయంలో తప్పుడు సమాచారం ఇచ్చి విదేశాలకు చెక్కేసి నందుకు మోనికాపై ఇండియన్ పాస్‌పోర్ట్ యాక్ట్ ఉల్లంఘన క్రింద, దేశ ద్రోహులతో చేతులు కలిపిన నేరం క్రింద రెండు కేసులు నమోదయ్యాయి. ఆమె కోసం పోలీసులు గాలిస్తున్నారు.

సౌందర్య 'కమలం'

తెలుగులో ఈ మధ్య సినిమాలు లేక స్వస్థలం బెంగుళూరులో వుంటున్న సౌందర్య ఈ మధ్య సమర్థ సంఘంపేరిట బెంగుళూరులో బాలగంగాధర్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఆర్ఆర్ఎస్. మహాసభలో పాల్గొంది. ఈ సభలో కేంద్ర మంత్రులు వెంకయ్యనాయుడు, అనంత కుమార్ కూడా పాల్గొన్నారు. సౌందర్య ఈ సభకు కాషాయ రంగు చీరకట్టి హాజరయ్యింది. ఈ సభ నిర్వహణ ఏర్పాట్లు సౌందర్య సోదరుడు చేపట్టాడు.

హైదరాబాద్ సినిమా వార్తలు

సీనియర్ హీరోయిన్లు విజయ శాంతి, గౌతమి నడిచిన త్రోవలోనే సౌందర్య బిజెపిలోకి వస్తుందని బెంగుళూరు పత్రికల్లో వార్తలు గుప్పుమన్నాయి.

ఉషాకిరణ్ మూవీస్‌లో మహారాష్ట్ర సిఎం కొడుకు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి విలాసరావు దేశ్‌ముఖ్ కుమారుడు రితేష్‌ను హీరోను చేసి ఉషాకిరణ్ మూవీస్ 'నువ్వే కావాలి' చిత్రాన్ని హిందీలో తీస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ రహస్యంగా రామోజీ ఫిలింసిటీలో జరుగుతోంది. పత్రికల వారిని ఎవర్ని ఇక్కడకు రానివ్వడం లేదు. మహారాష్ట్ర సిఎం 'ఊ' అని అంటే ముంబాయి పరిశ్రమలో ఎందరో నిర్మాతలు అందగాడైన రితేష్‌ను ఎప్పుడో హీరోను చేసేవారు. న్యూయార్క్ యూనివర్శిటీలో ఆర్కిటెక్చర్ కోర్సు చదివిన రితేష్‌ను సరిగ్గా పరిశ్రమకు పరిచయం చేసే శక్తి రామోజీరావుకు వుందని విలాసరావు భావిస్తే, ఈ పరిచయంతో ఈ టివి ఛానల్స్ ఉత్తరాది భాషల్లో విస్తరించను, మహారాష్ట్ర సిఎం పలుకుబడి రామోజీ రావు వుపయోగించుకొంటున్నారు.

రోజాకు పదవి

తమిళ చిత్రాల్లో ఎక్కువగా నటిస్తున్న హీరోయిన్ రోజాకు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫిలిం అండ్ టెలివిజన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవినిచ్చారు. ఈ పదవీకాలం మూడేళ్లు.

తొరవ 11వ పేజీలో



నువ్వుంటే చాలు చిత్రంలో ముఖేష్, సోనీరాజ్

అశ్లీలంలో అందం ఉంది!

తాజ్‌మహల్ చిత్రంతో తెలుగు పరిశ్రమలో అడుగిడిన సంఘవి, దరిదాపుల అందరూ హీరోల ప్రక్కన నటించింది. ఈ మధ్య మరీ లావైన సంఘవి పరశురాం చిత్రంలో నాజూగ్గా తయారయ్యింది. దీంతో మరో రెండు చిత్రాల్లో నటించే అవకాశాలు వచ్చాయి. ఈ విషయమై హైదరాబాద్‌లో తాను నటిస్తున్న చిత్రం షూటింగ్ గ్యాప్‌లో మాట్లాడింది. సంప్రదాయపు వంటలంటే నాకెంతో ఇష్టం. దీనివల్ల బరువు పెరుగుతున్నాననే భయంతో డైటింగ్ మొదలు పెట్టాను. కొత్తతరం తారలకు అన్ని విషయాల్లో పోటిగా నిలుస్తానని సంఘవి చెప్పింది. ఆడది అందానికి సింబల్ అనీ, స్త్రీ సౌందర్యం విశ్వజనీయమైందనీ, అందానికి, అశ్లీలానికి చాలా తేడా వుందనీ, ఆ తేడా గ్రహించాలంటే చూసే వ్యక్తుల్లో సౌందర్యకాంక్ష వుండాలని చెబుకు విసిరింది.

బాలకృష్ణ దెబ్బకు బెదరిన సిమ్రాన్

తెలుగులో బాలకృష్ణ - సిమ్రాన్ జంట విజయవంతమైన జంట. వీరిద్దరూ కలసి నటించిన సమరసింహారెడ్డి, నరసింహనాయుడు చిత్రాలు సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. వీరిద్దరూ కలసి నటించిన సీమసింహం చిత్రం అంతగా ఆడకపోయినా తన సరసన మరో చిత్రంలో సిమ్రాన్ నటించే అవకాశం బాలకృష్ణ కల్పించారు. ఈ చిత్రం డేట్స్ ఇవ్వను నిర్మాత, దర్శకులు హీరో, హీరోయిన్‌ను పిలిచి సమావేశం ఏర్పాటు

సంఘవి నిర్వచనం

చేశారు. కాని సిమ్రాన్ కబురు, కాకరకాయ లేకుండా ఈ సమావేశానికి హాజరు కాలేదు. బాలకృష్ణ వరుసగా రెండు రోజులపాటు సిమ్రాన్ కోసం ఎదురుచూసి అసహనానికి గురయ్యాడు. వెంటనే సిమ్రాన్‌కు ఫోన్ చేసి చెప్పిన పైంకు మర్యాదగా రాకపోతే అసలు తెలుగు గడ్డ మీదే ఇక అడుగు పెట్టలేవు అని స్ట్రాంగ్‌గా వార్నింగ్ ఇచ్చాడట. ఆ సమయంలో సిమ్రాన్, కమల్ సరసన చెన్నైలో పమ్మల్ కె. సంబంధం చిత్రంలో నటిస్తుండింది. విషయం కమల్‌కు చెప్పగానే ఆయన ఓకే అనడంతో హైదరాబాద్‌కు బెదిరింపు ఫోన్ చేసిన ఐదుగంటల్లో వచ్చి వాలింది.

హీరోయిన్ కావడం కష్టమంటున్న అమీషా

బద్రి, కహోనాప్యార్‌హై, గదర్ చిత్రాల్లో హీరోయిన్ అమీషా సినిమా జీవితంపైకి కనిపించినంత సులభం కాదంటుంది. తెరపై తళుక్కున మెరిసే హీరోయిన్ తెర వెనుక చాలా ఇబ్బందులు పడాలంటుంది. సినీతారల జీవితాలపై అందరికీ ఆసక్తి ఎక్కువే. అందరి దృష్టి వాళ్ల మీదే వుంటుంది. దీంతో వాళ్లకంటూ ప్రైవేటు జీవితం లేకుండా పోతుంది. ఏం చేసినా అందరికీ తెలిసేలాగా చెయ్యాలి. ఇక్కడ వున్నంత ఒత్తిడి మరే రంగంలోనూ వుండదు. ఏ వ్యాపార విజయానికైనా కొన్ని సూత్రాలు, సిద్ధాంతాలు వుంటాయి. కానీ సినిమా విషయంలో అలా కాదు. ఇక్కడ హిట్ ఫార్ములా అనేది ఏదీ వుండదు. సినిమా నిర్మాణం ప్రారంభమయ్యే నాటి నుంచీ సినిమా విడుదలయ్యేలోగా ప్రేక్షకుల అభిరుచుల్లో మార్పు వచ్చేయవచ్చు. దీని ఫలితం సినిమా విజయం మీద అందులో నటించిన వారి మీద తప్పక వుంటుందని వివరించింది.

నీతో చెప్పాలని - బాగాలేదని...

ఒకరినొకరు గాఢంగా ప్రేమించుకున్న ఇద్దరు ప్రేమికులు ఒకరికొకరుగా నిలిచి పోవాలని, ఇద్దరూ ఒకటిగా కలసిపోవాలని ఆశపడతారు. ఆవేశం చూపెడతారు. వారిలో లోలోన దాగివున్న ప్రేమను 'నీతో చెప్పాలని' - వుంది అని ఇద్దరూ అనుకుంటూ వుంటారు. కాని మనసులో వున్న మాటను నోటితో చెప్పుకోలేక సతమతమవుతుంటారు. ఈ చిన్న విషయం చిత్రం చివర వరకు సాగుతుంది.

కొత్తగా దర్శకత్వం వహించిన బి.సత్యానాయుడు అందరు దర్శకుల మాదిరే పరామామూలుగా కథ, స్క్రీన్‌ప్లే వ్రాసి దర్శకత్వం వహించారు. కాలేజీ చదువు పూర్తయ్యాక బాలు (ఆకాష్) తల్లిదండ్రులు అతనికి వివాహం చెయ్యాలనుకుంటారు. అతడేమో ప్రేమించి పెళ్లి చేసుకుంటానంటాడు. తనకు తగిన అమ్మాయి కోసం వెతుకుతారు. ఎవ్వరూ నచ్చరు. విసిగిపోయి తన తల్లిదండ్రులు నిర్ణయించిన సంబంధమే చేసుకోనిశ్చయించుకుంటాడు. ఆ సమయంలో తాను చదువుకున్న కాలేజీలో జరుగుతున్న ఒక ఫంక్షనుకు పోతాడు. అక్కడ అతనికి ఐశ్వర్య (అనుప్రియ) అనే అమ్మాయి తటస్థపడుతుంది. ఆ అమ్మాయి మీద మనసు పడుతుంది.

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ఇద్దరి మధ్య పరిచయాలు, స్నేహం పెరిగిపోతాయి. ఇద్దరూ ఒకరినొకరు ప్రేమించుకుంటారు. కాని ఇద్దరూ - ఒకరినొకరు వారి ప్రేమను మాత్రం తెలియపరచుకోరు. ఒకరి ప్రేమ ఒకరికి చెప్పుకోక పోవటమనేది చిత్రం చివర వరకు అర్థపర్థం లేని సన్నివేశాలతో సాగుతుంది. ప్రేమికులిద్దరూ ప్రేమని వ్యక్తం చేసుకునే సందర్భం వచ్చేవరికి వెంటనే కొన్ని సమస్యలు ఎదురవుతాయి. ఆ సమస్యలను అధిగమించి బాలు, ఐశ్వర్య వారి ప్రేమను సఫలం చేసుకుంటారు.

కథలో పటుత్వం లేదు. దర్శకుడు చిత్రంలో కొత్త దనాన్ని, చురుకు దనాన్ని చొప్పించలేక పోయాడు. ఏ పాత్రా ఎదగలేదు. బాలు పాత్రకు అంతగా ప్రాధాన్యత చిక్కలేదు. 'ఆనందం' చిత్రంలో హీరోగా మంచిపేరు తెచ్చుకున్న ఆకాష్ బాలు పాత్రలో రాణించలేక పోయాడు. యాక్షన్ కృత్రిమమనిపిస్తుంది. ఐశ్వర్య పాత్ర ప్రముఖంగా కనిపిస్తుంది. అనుప్రియ తన పాత్రలో బాగా నటించింది. పజిల్స్ పిచ్చితో నతమతమయ్యే లెక్కల మాస్టారుగా బ్రహ్మానందం అతని శిష్యుడుగా సుధాకర్ కొంత వరకు హాస్యం అందించారు. ఎం.ఎస్.నారాయణ హాస్యం అపహాస్యంగా వుంది.

తొరవ 11వ పేజీలో

అభినందనలు



మా అభివృద్ధికి కారకులు, మాజీ ముఖ్యమంత్రి, పార్లమెంటు సభ్యులు
శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారి
సతీమణి,
వెంకటగిరి ఎమ్మెల్యే



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు

జాతీయస్థాయిలో తన సేవలకు గుర్తింపుగా
ఇందిరా గాంధీ ప్రియదర్శిని అవార్డు స్వీకరించిన
శుభసందర్భంలో వారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు...



చెన్నారెడ్డి సరోజనమ్మ
మాజీ కౌన్సిలర్, నెల్లూరు

వారఫలాలు

23.3.2002తేది నుంచి 29.3.2002తేది నుంచి మేషంలో శుక్ర, వృషభంలో కనిరాబుధులు, మిథునంలో గురువు, వృశ్చికంలో శేతువు, కుంభంలో బుధుడు, 26 నుంచి మీనంలో, మీనంలో రవి, శుక్రులు, 27తేది నుంచి మేషంలో శుక్రుడు, కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు.



మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

అదుపులేని ఖర్చులతో ఆర్థికస్థితి సరిగా ఉండదు. రుణాలు తీరవు. ఇంకా రుణం చేయవలసి రావచ్చును. బంధువులలో ఆరోగ్య లోపం ఉంటుంది. కేసులు తగాదాలు వాయిదా కోరండి. వాహన ఖర్చులు పెరుగుతాయి. అధికార్ల వల్లగాని, రాజకీయ వర్గాల వల్లగాని సమస్యలనెదుర్కొంటారు. ఆరోగ్యం సరిగా ఉండక బాధపడతారు. వారం ప్రారంభంలో ప్రయాణాలు, అనుకున్న పనులు మిగిలిపోవడం, రాజకీయ అప్రదిష్టలు, కుటుంబ సభ్యులతో విభేదాలుండవచ్చున.



వృషభం

(కృత్తిక2,3,4పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2పాదాలు)

ఆదాయం బాగుండి గతవారంలాగా సాగుతుంది. హామీలు, అప్పులు ఇవ్వకండి. మనస్తిమితం సరిగా ఉండదు. తొందర ఎక్కువ. వాణిజ్య, వృత్తి, పారిశ్రామిక రంగాలలో ఉపాధి విస్తరణ అవకాశాలు బాగుంటాయి. ఉద్యోగులకు మంచి గుర్తింపు, అధికార వర్గ సహకారం బాగుంటుంది. కుటుంబ ఆత్మీయులకు ఆరోగ్య లోపం ఉంటుంది. విద్యాప్రగతి, శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి.



మిథునం

మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలు ఆశాజనకంగా వుండి, ఆదాయం పెరుగుతుంది. రుణభారం తగ్గుతుంది. మొగమాటం ఖర్చులు, ఆతంబరాల ఖర్చులు ఎక్కువకాగలవు. మీ ఆరోగ్యం జాగ్రత్త.



కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

వాణిజ్య లావాదేవీలలో లోపాలు దొర్లి నష్టం కలుగవచ్చును. వ్యవసాయ, వృత్తి రంగాలలో ఫలసాయం, ఆర్థికస్థితి బాగుంటుంది. బంధువర్గంలో కొంత విభేదాలు పొడసూపుతాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు, అధికారుల సహకారం బాగుంటుంది. రాజకీయంగా పలుకుబడి పెరుగుతుంది. పెట్టుబడి రంగాలలో ఇబ్బందులు, న్యాయపరమైన చిక్కులు, వారం ప్రారంభంలో అనారోగ్యం ఉంటుంది.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆదాయ, వ్యయాలు సమానంగా ఉంటాయి. శ్రమకు తగ్గ ప్రయోజనం లభించదు. కుటుంబ సభ్యులకు అనారోగ్యం, వ్యాపార నిర్వహణలో లోపాలు, రావలసిన బాకీలు నిలబడి పోవటం జరుగుతుంది. ఆరోగ్యం లోపించవచ్చు. అధికారుల వల్ల ఇబ్బందులు, బాధ్యతల నిర్వహణలో శ్రమ ఉంటుంది. క్రయవిక్రయాలలో లాభాలుండవు. శుభకార్యాలలో పాల్గొంటారు. వాణిజ్య రంగాలలో అవకాశాలు తప్పి పోవచ్చు.



కన్య

ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. అనుకోని ఖర్చులు పైనబడగలవు. ముఖ్య పనులు వాయిదాపడగలవు. వాహన రిపేర్లు, భూ, యంత్ర సంబంధిత ఖర్చులు ఏర్పడగలవు. రాజకీయ వర్గాల వారికి ప్రోద్బలం, ఉద్యోగులకు అధికారుల సహకారం, ఉద్యోగ నిర్వహణలో గుర్తింపు, విద్యాప్రగతి బాగుంటుంది. మాతస వస్తువులు కొంటారు. వారాంతంలో అనారోగ్యం.

పంచాంగం

తేది 25 సోమవారం మొహరం.
తేది 29 శుక్రవారం గుడ్‌ఫ్రైడే.

ముహూర్తాలు

తేది 24 ఆదివారం పగలు 11.46 గం.లకు మిథునలగ్నాన వ్యాపార, ఉపనయన, అన్నప్రాశ నాదులకు. తేది 27 బుధవారం రాత్రి 12.35 గం.లకు ధనుర్లగ్నాన వివాహ, గృహప్రవేశాలకు. తేది 28 గురువారం పగలు 11.54 గం.లకు మిథునల గ్నాన గృహారంభ, వ్యాపార, వివాహాది శుభకార్యాలకు సుముహూర్తాలున్నాయి.

మార్చి తిథులు

ఫాల్గుణ శుక్ల

తేది23శని నవమి ప 1.10గం.వ
తేది24ఆది దశమి ప11.40గం.వ
తేది25సోమ ఏకాదశిఉ9.50గం.వ
తేది26మంగళ ద్వాదశి ఉ7.50

పిదప త్రయోదశి పూర్తిగ

తేది27బుధ చతుర్దశి రా3.10గం.వ
తేది28గురు పౌర్ణమి రా12.45గం.వ
తేది29శుక్ర పాడ్యమి రా10.20గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.



తుల

చిత్ర3,4పాదాలు,స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆర్థికస్థితి సామాన్యంగా ఉండి క్రమంగా బాగుపడుతుంది. కొత్త వస్తువులు, వాహనాలుకొనే అవకాశాలున్నాయి. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ఇబ్బందులుంటాయి. కుటుంబ సభ్యులకు అనారోగ్యం, అనుకున్న పనులు సక్రమంగా జరగకపోవడం ఉంటుంది. పాత బాకీలు, ఆశించే రుణాలు పరిష్కారం కాగలవు. గాయాలు తగలడం జరుగుతుంది.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

పాతబాకీల పత్తిడి పెరుగుతుంది. కష్టపడినా సరైన ఆర్థిక ఫలితం ఉండదు. ఆదాయం సామాన్యం. బుద్ధి చురుగ్గా పనిచేయక నిర్ణయాలలో అలస్యం జరుగుతుంది. మీకు, ఇంట్లో వారికి ఆరోగ్యం జాగ్రత్త. వాణిజ్య అవకాశాలు లభించినా పన్నిహితుల వల్ల నష్టపడతారు. శుభకార్యాలలో పాల్గొంటారు. రాజకీయ పలుకుబడి బాగుంటుంది. కొత్తవారి పరిచయాలు, క్రయవిక్రయాలు నిర్ణయం కావడం, ఉద్యోగ వర్గాలకు అధికారుల సహకారం ఉంటుంది.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆర్థిక వ్యవహారాలు ఆదాయకరంగా వుండి, వాణిజ్య, పారిశ్రామిక రంగాల వారికి మంచి అవకాశాలు వస్తాయి. స్థిరాస్తుల లావాదేవీలు జరుగుతాయి. కుటుంబంలో శుభకార్యం నిర్ణయం కావచ్చును. వస్తు, వాహన సౌఖ్యం ఉంటుంది. అనుకోని ప్రయాణాలు, ధన రూపంలో ఇతరులకు సహాయపడటం జరుగుతుంది. ఉద్యోగులకు మంచి గుర్తింపు, అధికారుల వద్ద పలుకుబడి ఉండి, పనులు విజయవంతంగా చేస్తారు. విద్యాప్రగతి బాగుంటుంది.



మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1,2పాదాలు)

వృత్తి వ్యాపార, వాణిజ్య రంగాలలో ఆదాయం బాగుంటుంది. కాని ఖర్చులకు అదుపు ఉండదు. ఇతరులతో చిన్న చిన్న మనస్పర్ధలు వస్తాయి. అనుకున్న పనులు తొందరగా జరగవు. ఉద్యోగులకు అధికారవర్గంతో ఇబ్బందులు కాగలవు. ఆరోగ్యం కూడా అంతంత మాత్రమే. కొన్ని వ్యాయ పరమైన చర్యలకై నిర్ణయాలు జరగవచ్చును. రావలసిన బాకీలు నిలబడిపోతాయి. విద్యా ప్రగతి పరిగాలు ఉండదు. శుభకార్యాల నిర్ణయాలు వాయిదా పడటం జరుగుతుంది.



కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

అనుకున్న పనులు జరుగుతాయి. ఆర్థిక పరిస్థితి బాగుండి ఆదాయం పెరుగుతుంది. చరస్థిరాస్తుల పెరుగుదల జరుగుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. ఇతరులకు తగువిధంగా సహాయం చేస్తారు. శుభవార్తలు వింటారు. రావలసిన బాకీలు వసూలు జరుగుతుంది. ఉద్యోగులకు మంచి గుర్తింపు, దక్షత ఉంటుంది. రాజకీయ ప్రాబల్యం పెరుగుతుంది.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

పనులు అనుకూలంగా జరుగుతాయి. పెట్టుబడి, వాణిజ్య రంగాలలో పెరుగుదలకు అవకాశాలు వస్తాయి. అయితే సన్నిహితుల వల్ల వస్తు, ధన నష్టం జరుగవచ్చును. న్యాయవ్యవహారాలలో రాజీకి వస్తాయి. అధికార వర్గాల సహకారం ఉద్యోగులకు ఉంటుంది. ఆశించే రుణాలు, రావలసిన బాకీలు కొంత వరకు లభిస్తాయి. దూర ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం, కుటుంబ సౌఖ్యం, అనుకోని స్వల్ప ఆదాయం ఉంటుంది. ఆరోగ్యం సరిగా ఉండదు. కుటుంబ సభ్యులు కూడా అనారోగ్య బాధితులే. విద్యాప్రగతి బాగుంటుంది.

జనవాణి

3వ పేజీ కొరవ

జరుగుతున్న పనులు పర్యవేక్షిస్తుండేవారు. సాయంత్రం అప్పుడప్పుడు తిక్కవరపు రామిరెడ్డి గారు వచ్చి వెళ్లేవారు. సంస్థ అభివృద్ధి కోసం పొణకా కనకమ్మ గారు నిత్యం శ్రమించేవారు. ఆనాడు పేరు ప్రఖ్యాతులున్న ఎం.ఎస్. సుబ్బలక్ష్మి గాత్రకచ్చేరి, పద్మిని రాగిణి నృత్యప్రదర్శన స్కూలు అభివృద్ధి కోసం ఏర్పాటు చేశారు. జమీన్‌రైతులో వ్రాసినట్లు విద్యాలయం అభివృద్ధికి ఎందరో సహకరించి వుండవచ్చు. కాని ఆ విద్యాలయ నిర్మాత పొణకా కనకమ్మ. ఇందులో ఎటువంటి సందేహాలకు తావులేదు.

గూడూరు *శ్రీలక్ష్మమ్మ*

రాజకీయ అవినీతిని నిలువరించాలి

దేశంలో రాజకీయ అవినీతి వానాటికి పెరిగి పోతోంది. దీన్ని అరికట్టకపోతే ప్రజాస్వామ్య సౌధాలు కూలిపోతాయి. రాజకీయ నాయకులు అవినీతి పరులైతే మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థ అవినీతి మయమై పోతుంది. ప్రజలు ప్రభుత్వంపై పత్తిడి తెచ్చి చట్టాలను పరించైనా సరే రాజకీయ అవినీతిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. లోక్‌పాల్ బిల్లు ద్వారా దేశంలో ఉన్నతస్థాయి రాజకీయ వ్యక్తుల అవినీతి అరికడతామని స్వాతంత్ర్యానంతరం నుంచి చెబుతూనే వస్తున్నారు. అది ఆచరణలో ఇంత వరకు రాలేదు. లోక్‌పాల్ నియామకం ఇంత వరకు జరగలేదు.

గూడూరు *కె.కిరణ్*

ఫ్లాగ్ కోడ్ ఉల్లంఘన

ప్రభుత్వ, మిలటరీ లాంఛనాలతో అంత్యక్రియలు జరుపబడే సందర్భంలో ఆయా విశేష వ్యక్తులకు కప్పే జాతీయ పతాకంలో కాషాయరంగు తలవైపు వుండాలని ఫ్లాగ్ కోడ్ నిర్దేశిస్తుంది. కాని ఈ సుధ్య ఈ నిబంధన సరిగ్గా అమలు కావడం లేదు. దివంగత స్పీకర్ బాలయోగి పై కప్పబడిన జాతీయ పతాకం ఆ విధంగా కప్పలేదు. ఈ పొరపాటును చివరి వరకు సరిదిద్దనే లేదు. భవిష్యత్తులోనూ ఈ తప్పు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యతను అధికార యంత్రాంగం స్వీకరించాలి.

నెల్లూరు *నాగరాజు*

యుపిలో రాష్ట్రపతి పాలన అవసరమా?

ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు ఏ పార్టీకి అధికారం రాలేదని చెప్పి గవర్నర్ విష్ణుకాంత్ శాస్త్రి రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేశారు. ఆ రాష్ట్రంలో కోట్లాది రూపాయలు ప్రజాధనం ఖర్చుపెట్టి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. అన్ని పార్టీల కన్నా సమాజ్‌వాది పార్టీకి ఎక్కువ స్థానాలొచ్చాయి. ఆ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఎంత మాత్రం అవకాశం ఇవ్వలేదు. దేశంలో నేడు చాలా రాష్ట్రాల్లో జాతీయ పార్టీలు ప్రభుత్వం ఏర్పాటుకు ప్రాంతీయ పార్టీలే ఊతంగా నిలిచి వున్నాయి. చాలా చోట్ల ప్రాంతీయ పార్టీలు అధికారంలో వున్నాయి. దేశంలో మారిన సమీకరణ మూలంగా ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రంలో ఒకే పార్టీకి మెజార్టీ సీట్లు రావడం అనేది గత రెండు దఫాలుగా జరగడం లేదు. ప్రజాప్రభుత్వాలపై నమ్మకం లేక రాష్ట్రపతి పాలనలోనే రాష్ట్రాలను వుంచితే కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాలో వుంటాయి. మెజార్టీ అనే మెలికతో సంబంధం లేకుండా రాష్ట్రాల్లో ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తే ఆ పార్టీ వారికి అధికారమిచ్చేట్లు రాజ్యాంగాన్ని సవరించాలి.

తూర్పుగోగులపల్లి *వి. పెంచలయ్య*

ఇచ్చట అన్నీ అమ్మబడును

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వసంస్థలన్నీ అమ్మకానికి పెట్టడం విడ్డూరం. ప్రతి సంస్థలో నష్టాలను సాకుగా చూపి సంస్థల ఆస్తుల విలువకంటే తక్కువ ధరకు వీటిని అమ్మేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో కోవూరు థర్మల్‌స్టేషన్‌ను, షుగర్ ఫ్యాక్టరీని సైతం ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం కన్నా సిగ్గుచేటైన వ్యవహారం మరొకటి లేదు.

గంగవరం *జి.రామకృష్ణప్రసాద్*

మానవత్వం కన్నా రాజకీయం ముఖ్యమా?

గుజరాత్‌లోని గోద్రా రైల్వే స్టేషన్‌లో కొంత మంది మతమౌఢ్యులు అరాచకం సృష్టించారు. ఆ తర్వాత మరో వర్గం దారుణ మారణకాండకు పాల్పడింది. మతప్రాతిపదికన గుజరాత్‌లో జరిగిన మారణ హోమంలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. గుజరాత్ ముఖ్యమంత్రి మతతత్వవాది కావడం వల్ల మారణ హోమం వారం రోజుల పాటు కొనసాగింది. స్వాతంత్ర్యం వచ్చిన యాభైఏళ్ల తర్వాత కూడా మతం పేరుతో దేశంలో మారణకాండ జరుగుతూపోతే సెక్యులర్ దేశమన్న ముసుగు మనం కప్పుకొని వున్నామని చెప్పడం తప్ప, మనం నిజమైన ప్రజాస్వామ్య ప్రియులం కామని యావత్ ప్రపంచం అర్థం చేసుకొంటుంది.

నెల్లూరు *ఎ. రామానుజస్వామి*

50 ఏళ్లక్రితం

3వ పేజీ కొరవ

కాంగ్రెస్ పార్టీ నాయకుడెవరైనది ఇద మిద్ధమని ఇంకా తేలలేదు. బహుశా ఈ సమస్య కలకత్తాలో తేలవచ్చు. అందరూ పట్టుబట్టితే రాజాజీ బాధ్యతలు స్వీకరిస్తారో చూడవలసి వుంది. కాని మెజారిటీ లేకుండా మంత్రివర్గ నిర్మాణ బాధ్యత నెత్తిన వేసుకొనుటకు రాజగోపాలాచారి గారు ఏమి ఒప్పుకొంటారో అనుమానాస్పదమే?

నెల్లూరు ముచ్చట్లు


ఇంజనియర్ మార్పు

అష్టకాల - దొడ్లా - గునుపాటి వ్యక్తులకే గాక పబ్లిక్ సంస్థలకు కూడా మిత్రుడున్నూ, అచ్చం తెలుగు ఖద్దరు టోపీధారియున్నూ అయిన మన ఎగ్జిక్యూటివ్ ఇంజనియర్ సి.వి.ఎన్. నరసింహారావు గారిని తుంగభద్రకు మార్చి వారికి బదులు నేదోరేపో పెన్నేరు సిద్ధంగానున్న నెల్లూరుకు పరిచితుడైన తమిళాధికారి గురుస్వామి అవరఘళ గారిని మనకు నియమించారట.

కుయ్యో! మొర్రో!!

దోమ బాధ యొకటి దొంగ
పాడొకటియు
కంటినిండ నిద్ర గాంచనీవు
పాల్తు, పోలిసుకాళిలి
బెంగమాన్పరా?
విశ్వాభిరామ, వినురవేమ.

-విమర్శకుడు




నెల్లూరు ఆర్టీవో కార్యాలయంలో కంప్యూటర్ ద్వారా తీసిన డ్రైవింగ్ లైసెన్సు కార్డును చూస్తున్న రాష్ట్ర మంత్రులు బి.వి. మోహన్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రక్కన మాజీ మంత్రి రమేష్‌రెడ్డి వున్నారు.

రైల్వే

4వ పేజీలో కొరవ

చర్య తీసుకోకపోవడంతో కొండావీధిలో కాస్త క్రీజున్న రౌడీషీటర్ మౌజా ఈ పనికి పాల్పడ్డాడు. చిన్నబజారు పాత కూరగాయల మార్కెట్ పక్క వున్న బాషా మసీదుకు మూలపేట పాట్టి శ్రీరాములు విగ్రహానికి వెళ్లే మార్గంలో రోడ్డు నానుకొని కొంత విలువైన భూమి వుంది. ఈ భూమిలో కొట్లు కట్టించి మసీదు బాధ్యతను అప్పగించి వుంది. ప్రక్కనే వుండిన ఐదు లక్షలకుపైగా విలువైన స్థలాన్ని గతంలో జామియా మసీదు స్థలాన్ని ఖుద్దూస్ నగర్ పేరుతో అమ్మిన మౌజా ధైర్యం చేసి అమ్మేశాడు. బాషా మసీదుకు జకీర్ హుస్సేన్ అధ్యక్షుడు. మౌజాకు దగ్గర బంధువు.కాని ఈ వ్యవహారంలో తన పాత్ర ఏమీ లేదని స్థానిక ముస్లిం పెద్దల సహకారంతో ఈ అక్రమ అమ్మకం రద్దు చేయిస్తానని చెబుతున్నాడు. మౌజా సోదరులు మతం మునుగులో మద్రాసు బస్టాండు వద్ద కోర్టు ప్రక్కనే అత్యంత విలువైన స్థలాన్ని ఆక్రమించి రాత్రికి రాత్రే మసీదు కట్టేశారు. ప్రస్తుతం ఇక్కడ శాశ్వత మసీదు ఏర్పడిపోయింది. దీనికి ఖుద్దూస్ మసీదుగా పేరు పెట్టారు. పదహారున్నర ఎకరాలను దురాక్రమించి అమ్ముకొన్న ప్రాంతానికి ఖుద్దూస్ నగర్ అని పేరు పెట్టి అక్కడా ఓ మసీదు కట్టి మతం రంగు పులిమి లాభపడ్డారు. ప్రస్తుతం బాషా మసీదు స్థలాన్ని అమ్మేశారు. గడ్డాలు పెంచి, ఐదు పూట్ల నమాజు చేస్తున్నామని చెప్పి నమ్మబలుకుతూ మసీదు స్థలాలు దురాక్రమించి



నెల్లూరు వేదాయపాళెంవాసి బి.వి.ఎన్. ప్రకాశరావు కుమార్తె మాధవి, ఆదోనికి చెందిన శ్రీహర్షల వివాహం 16 తేది నెల్లూరు టిటిడి కళ్యాణమండపంలో జరిగింది.

అమ్మేయడం భావ్యం కాదు. టౌన్‌లో ముస్లిం సంస్థల ఆస్తులను దురాక్రమించిన వారిపై కలెక్టర్ దర్యాప్తుకు ఆదేశిస్తే బాగుంటుంది.

బ్యాంకు కుంభకోణం వెనుకదాగిన నిజాలు!

నెల్లూరు సంతపేటలోని యూకో బ్యాంకులో జరిగిన కోటి రూపాయల కుంభకోణం వెనుక పలు ఆసక్తికర అంశాలు దాగివున్నాయి. ఈ కుంభకోణంలో ప్రధాన పాత్రధారులైన రామ్మూర్తి నగర్ వాసి కామిరెడ్డి రాఘవరెడ్డి ఇంటిపై మూడవ పట్టణ పోలీసులు దాడి చేసిన సమయంలో బ్యాంక్ మేనేజర్ లాకర్‌లో అతి రహస్యంగా వుండాల్సిన ఎన్నో విలువైన పత్రాలు దొరికాయి. కుంభకోణం బయటపడే వరకు బ్యాంకు మేనేజరుగా వుండిన జలపల్లి శ్రీనివాసరావు పచ్చి వ్యభిచారి అని చెబుతున్నారు. ఈ బలహీనతతోనే అతను కోరినప్పుడల్లా చెప్పిన చోటుకు అమ్మాయిలతో ప్రత్యక్షమై రాఘవరెడ్డి గట్టి బంధం ఏర్పర్చుకొన్నాడు. దీంతో ప్రతిదినం బ్యాంకును వెళ్లి కూర్చుంటూ వుండేవాడు. అల్లుకొన్న అమ్మాయిల బంధంతో రాఘవరెడ్డి రెకమెండేషన్‌తో మహిళా శిశు సంక్షేమ శాఖలో గుమస్తాగా పనిచేసే తన మిత్రుడు శేషయ్యకు 90వేల రూపాయల రుణం తొలుత ఇప్పించాడు. తరువాత తెలివైన పథకం రచించి మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్నట్లు దొంగ రికార్డులు, దస్తావేజులు సృష్టించి మరో 9మంది చేత రుణానికి దరఖాస్తు పెట్టించాడు. ఈ దొంగ రికార్డుల తయారీకి మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉద్యోగి పిచ్చయ్య అన్ని విధాలుగా సహకరించాడు. తాను రుణం పొందేందుకు తయారీగా వుంచిన తొమ్మిది మందికి ఇంగ్లీషులో సంతకం నేర్పించి, ట్రంకురోడ్డులోని ఒక ప్రముఖ ఎలక్ట్రిక్ షాపుల్లో ఒక్కొక్కరి పేరు మీద 90వేల రూపాయలకు కొటేషన్ తీసుకొన్నారు. ఈ తొమ్మిది మంది వద్ద ఒక్కొక్కరి వద్ద 13వేల వంతున బ్యాంకు మేనేజర్ పట్టుకొని 10రోజుల్లో రుణం మంజూరు చేసేశారు. మిగిలిన 77వేల రూపాయల్లో 64వేలు రాఘవరెడ్డి తీసుకొని మిగతా 13వేలు రుణం మంజూరు చేయించిన వారికి ఇచ్చాడు. ఈ మొత్తం తీసుకొన్న తొమ్మిది మందికి తమ పేరిట 90వేలు లోను డ్రా చేసిన విషయం తెలియదు. వీరంతా వీరు నివసించే ప్రాంత అడ్రస్సులు ఇవ్వడంతో మార్చి నెల వస్తుండడంతో తీసుకొన్న రుణం వాయిదా మొత్తం చెల్లించమని నోటీసులు జారీ చేయడంతో వారంతా గొల్లుమన్నారు. ఇదేమి అన్యాయమని నిలదీశారు. బినామీ పేర్లతో రుణాలు స్వాహా చేసిన రాఘవరెడ్డి బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతానని కాలయాపన చేస్తుంటే, లబ్దిదారులే బ్యాంకు మేనేజర్‌ను బ్యాంకు కెళ్లి నిలదీశారు. దీంతో అకస్మాత్తుగా మేనేజర్ బదలీ చేయించుకొని వెళ్లిపోయాడు. ప్రస్తుతం బ్యాంకు మేనేజర్ విశాఖపట్నంలో వుండి యాంటిసిపేటరీ బెయిల్ కోసం నెల్లూరు కోర్టులో దరఖాస్తు చేయగా కోర్టు తిరస్కరించింది. దీంతో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేయగా కౌంటర్‌ను మూడవ పట్టణ ఎస్ఐ రాంబాబు దాఖలు చేసివచ్చారు. రాఘవరెడ్డి పరారీలో వున్నాడు. మేనేజర్, రాఘవరెడ్డి కలసి మోసం చేసిన వారెవరైనా వుంటే తనకు ఫిర్యాదు చేయమని మూడవ పట్టణ ఎస్ఐ రాంబాబు కోరుతున్నారు.

చిత్రసమీక్ష

9వ పేజీలో కొరవ

మరుధూరి రాజా మాటలు పరవా లేదు. చిత్రానికంతా చెప్పుకోతగింది. కోటి సంగీతం పాటలకు ఆకట్టుకునే కమ్మని బాణీలు కుదిర్చాడు. `ప్రేమ అంటే అమ్మాయి లుక్సు కాదు లిప్సు కాదు' అనిచెప్తూ బాహ్య సౌందర్యం కంటే అంతః సౌందర్యం గొప్పదని దాన్ని ప్రేమించాలని యువత కు సందేశమిచ్చే ఈ పాటలు వినతగినవి. `అమ్మాయే టరకంట చూచిందంటె' - ఈ పాట, `మిస్సమ్మ' చిత్రంలో `బృందావనమది అందరిదీ' అనే పాట ట్యూన్‌లో అనుకరణగా సాగినా వినదగిందిగా వుంది. ప్రేమ జంట పాడుకునే మరో రెండు మెలోడ్యూయట్లు కూడా వున్నాయి. ఈ చిత్రానికి పాటలు కొంత ప్రాణం పోశాయి.

దొంగలు

4వ పేజీలో కొరవ

పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. మున్సిపల్ ఇంజనీరింగ్ వాటర్ వర్క్స్ నుంచి, బ్లీచింగ్ బస్తాలు, క్లోరిన్ క్యాన్‌లను ప్రహరిగోడపై నుంచి ఇవతలకు అందించి, తరలించేందుకు సిద్ధంగా వున్న సమయంలో కమీషనర్ పట్టుకున్నారు. వెంటనే ఎస్పీకి సమాచారం అందించడంతో, పోలీసులు రంగ ప్రవేశం చేసి తీగలాగడంతో డొంక కదిలింది. ఏడాదిలో కనీసం 10లక్షల రూపాయల బ్లీచింగ్, క్లోరిన్ ఇతర సామగ్రిని తొమ్మిది మంది మున్సిపల్ సిబ్బంది అమ్ముకున్నారట. ప్రతిరోజూ రాత్రి వీళ్లకు ఇదే పని. మున్సిపల్ దొంగలు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసు గాలింపు కూడా ముమ్మరమైంది - మున్సిపల్ దొంగలను కాపుకాసి పట్టుకున్న కమీషనర్ నిజంగా అభినందనీయుడు.

కసాయి

4వ పేజీలో కొరవ

దహనం చేసి తిరిగి వచ్చాడు. చుట్టు ప్రక్కల వాళ్లు జరిగిన తంతు చూసి నిలదీస్తే మత్తు మాత్రలు మింగి ఆత్మ హత్య చేసుకుందని కొందరికి, ఉరి వేసుకొందని మరికొందరికి చెప్పాడు. కథ తమ్ముడు కూడ అక్క చనిపోయిన సమయంలో కాలేజికివెళ్లి వుండడం వల్ల ఇంట్లో ఏమి జరిగిందో చెప్పలేక పోతున్నాడు. స్థానికులు కొందరు మాత్రం కథను ఉదయం రామిరెడ్డి కొడుతుండగా తాము చూసినట్లు చెబుతున్నారు. తగలరానిచోట తగిలి ఆమె మరణించడంతో బంధువులకు సైతం చెప్పకుండా శవాన్ని దహనం చేసినట్లుంది. పోలీసులు రంగంలోకి దిగి ఆరా తీస్తే ఇంత దురాగతానికి రామిరెడ్డి ఎందుకు పాల్పడ్డాడో బయటపడుతుంది.

సినిమా

9వ పేజీలో కొరవ

గతంలో జరిగిన అసెంబ్లీ, ఈ మధ్య జరిగిన జడ్పీటిసి, ఎమ్పీటిసి ఎన్నికల్లో రోజా తెలుగుదేశం పార్టీ తరపున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఈ పదవి వరించిందని చెప్పొచ్చు.

కొత్త గెటప్‌లో కమల్‌హాసన్

ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు కొంగ్రొత్త గెటప్పులతో కనపడే కమల్ హాసన్ పంచతంత్రం చిత్రంలో మరో కొత్తగెటప్ పోషించనున్నాడు. ఎయిం ఫోర్స్ ఆఫీసర్‌గా మిసాల్ని కలుపుతూ ఓ చిన్న పిల్లి గడ్డంతో కమల్ హాసన్ ఈ చిత్రంలో కనపడుతాడు. సలుగురు హీరోలు. అద్యంతం హాస్య రసాన్ని పోలతో పాగే ఈ చిత్రంలో హీరోయిన్ సిమ్రాన్.

వినూత్న పాత్రలే పోషిస్తా!

మనీ చిత్రంలో పరిచయం అయిన రేణుకా సహానీ దూరదర్శన్‌లో ప్రసారమయ్యే సురభి కార్యక్రమం ద్వారా అందరికీ సుపరిచితమే. చెరగని చిరునవ్వు, చక్కటి వ్యాఖ్యానంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకునే రేణుకా సహానీ 'హమ్ ఆప్కే హై కౌన్' చిత్రంలో సల్మాన్ ఖాన్‌కు చెల్లిగా నటించింది. టీవి సీరియల్స్‌లో బిజీగా వుండే రేణుక ఈ మధ్య వీటిలో నటించడం మానింది. కారణమడిగితే ఇంటి గొడవలు, తగాదాలు, కుట్రలు, పన్నాగాలతో స్త్రీని వంటింటి కుందేలుగా, బావిలో కప్పలా చిత్రీకరించడం ఈ మధ్య టీవిల్లో ఎక్కువయ్యింది. అలాంటి పాత్రలు చేసే బదులు ఖాళీగా కూర్చోవడమే బెటర్. గతంలో స్త్రీని శక్తివంతురాలిగా, ధైర్యవంతురాలిగా చిత్రించే సీరియల్స్ వచ్చేవి. ఇటువంటిపాత్రలు ధరించడం వల్ల ఎంతో ఆనందంగా వుండేది. ఇప్పుడొస్తున్న ఊకదంపుడు సీరియల్స్‌ను ప్రేక్షకులు విసుక్కొంటున్నారు. దీని వల్ల వినూత్న పాత్రలు పుట్టడం ఖాయం. ఇటువంటి పాత్రల్లోనే మళ్లీ తాను కనపడతానంటూంది.

యన్.ఎల్.ఆర్. 30491
(లావులు)

ఎడగారుకు పనికివచ్చేవి, 120 రోజులలో కోతకు వచ్చేవి. మంచి వరి ధాన్యం రెడీగా వున్నవి. కావలసినవారు

దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి
కొత్తూరు, కోవూరు
ఫోన్: 9222 - 71173

అమ్మకానికి మాగాణి

నాయుడుపేట - శ్రీకాళహస్తి రోడ్డులో నాయుడుపేటకు రెండు కి.మీ దూరంలో పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామంలో 10 ఎకరాల మాగాణి అమ్మకానికి వుంది. బోరు వసతి కలదు. రొయ్యల పెంపకానికి కూడా అనువైనది. వివరాలకు

ఫోన్: (040) 7702253/(08623) 47977


ధరలకు రెక్కలు

4వ పేజీలో తొరవ

పాపుల్లోని బియ్యాన్నే కొని తింటున్నారు. తమిళనాడు మార్కెట్‌లో నెల్లూరు బియ్యానికి బాగా డిమాండ్ వుండడంతో నెల్లూరులోని మిల్లర్లు కృత్రిమ కొరతను బాగా సొమ్ము చేసుకొంటున్నారు. పౌరసరఫరాల శాఖాధికారులు, జాయింట్ కలెక్టర్ గారికి గానీ మిల్లర్ల గోడౌన్ల మీద దాడి చేసే తీరిక లేకుండాపోయింది. బడ్జెట్ భారంతో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతోపాటు పెరిగిన బియ్యం కొని తినలేక సామాన్య, మధ్యతరగతి ప్రజలు అటు చావలేక, ఇటు బతకలేక పోతున్నారు.

ఆర్టీసి బస్టాండ్‌లో మహిళలకు ఇబ్బంది

నెల్లూరు ఆర్టీసి బస్టాండులో గత ఐరవై రోజాలుగా మహిళలు ఉపయోగించే మరుగుదొడ్లు మూతపడడంతో దూరప్రాంతాల నుంచి ప్రయాణం చేస్తూ వస్తున్న మహిళలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసి బస్టాండ్‌లో పురుషులకు, మహిళలకు వేరు వేరుగా మరుగుదొడ్లున్నాయి. మహిళల మరుగుదొడ్లను ఐరవై రోజుల క్రితం మరమ్మత్తుల పేరుతో మూసేశారు. వెంటనే మరమ్మత్తులు చేయక కాలయాపన చేస్తూ పురుషుల మరుగు దొడ్లలోనికి మహిళలను పంపిస్తున్నారు. అత్యవసరం కావడంతో ముందు మరుగుదొడ్ల లోనికి వెళ్లిన మహిళలు అక్కడ పురుషులు నిలబడి మాత్ర విసర్జన చేస్తుండడంతో బెంబేలెత్తి బయటకు పరుగులు తీస్తున్నారు. నెల్లూరు బస్టాండ్‌కు నిత్యం బయట డిపోల నుంచి పందల సంఖ్యలో బస్సులొస్తాయి. ఇక్కడ నుండి వేలాది మంది మహిళలు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. ప్రతిదినం వెయ్యి మందికి పైగా మహిళలు మరుగుదొడ్లను ఉపయోగించుకొంటారు. అత్యవసరంగా రాత్రివేళల్లో పురుషుల మరుగుదొడ్లలో వున్న మహిళలను కొందరు ఆకతాయిలు ఆటపట్టించడంతో వారం రోజుల క్రితం బస్టాండులో పెద్ద గలాటా జరిగింది. ఆర్టీసి బస్టాండ్ మరుగుదొడ్లు అత్యావశ్యకాలు . ఆర్టీసి రీజనల్, డిపో మేనేజర్లు, ఇతర అధికారులంతా బస్టాండ్‌పైన ఆఫీసుల్లో వుండి - ఒక చిన్న సమస్య పరిష్కారానికి ఇన్నాళ్లు సాగదీయడం పనికి మాలిన తనం. వెనువెంటనే ఆర్టీసి బస్టాండ్‌లో మహిళల కోసం తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటుకు పూనుకోవాలి.



నెల్లూరు, కృష్ణానగర్‌వాసి పెరుమాళ్లి భోగేందర్ రెడ్డి మనుమడు గగన్ రెడ్డి, అనురాధల వివాహం మార్చి 1 తేది నోముల్లెడ్డివారి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.

లేకుంటే మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయించాలి.

కొత్తభవనంలోకి దీప్తి నర్సింగ్ హోమ్

చిన్న వయస్సులోనే జనరల్, వాస్కులర్ సర్జన్‌గా నెల్లూరులో పేరుగాంచిన డాక్టర్ లోకనాథం బృందావనంలో కొత్తగా కట్టిన దీప్తి నర్సింగ్ హోమ్‌లోకి 17తేది మారారు. కొత్త నర్సింగ్ హోమ్‌ను చంఢిఘర్‌లోని పిగ్మర్ వైద్య సంస్థలో జనరల్ సర్జికల్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్.ఎం.బోస్ ప్రారంభించారు. ఒపిడి బ్లాక్స్‌ను డాక్టర్ జెట్టి శేషారెడ్డి, జనరల్ వార్డుకు ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ టి.మోహన్‌రావు రిబ్బన్ కత్తించారు. కొత్త నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ లోకనాథం తోపాటు ఆయన సతీమణి ప్రసూతి మరియు గర్భకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్.సుమతి అందుబాటులో వుంటారు. అరుదైన సర్జరీలతో పేరు తెచ్చుకొన్న డాక్టర్ లోకనాథం దంపతులు అన్ని వర్గాల ప్రజలకు తమ ఫీజులతో అందుబాటులో వుంటే మరింత ఎత్తుకు ఎదగడం ఖాయం. కొత్త నర్సింగ్ హోమ్ ప్రారంభించిన డాక్టర్ లోకనాథంకు మా అభినందనలు.

కానిస్టేబుల్ కుటుంబానికి సాయం

డ్యూటీలో వుండి చనిపోయిన పోలీసు కుటుంబాల వారికి ఆర్థిక సహాయం చేసేందుకు పోలీసు ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు మానవతా సహాయనిధిని ఎస్పీ శ్రీనివాస రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ నిధి నుంచి జనవరి నెలలో విధి నిర్వహణలో చనిపోయిన ఆర్మ్‌డ్ రిజర్వుడు కానిస్టేబుల్ కె.పాండురంగయ్య సతీమణి ప్రసన్నకు 20వేల రూపాయల చెక్కును 20తేది ఎస్పీ అందించారు. జిల్లాలోని ప్రతి పోలీసు ఉద్యోగి జీతంలో నెలకు పది రూపాయల వంతున రికవరీ చేయించి ఆర్థికంగా బాధితులను ఆదుకొనేలా నిశ్చయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు టి.మోహన్‌రావు, ఎసి. నాగేశ్వరరావు, ఆర్మ్‌డ్ రిజర్వుడు ఇన్స్‌పెక్టర్ కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గోమతి స్కూల్ క్రీడా దినోత్సవం

గోమతి స్కూల్ నాల్గవ వార్షిక క్రీడాదినోత్సవం 16తేది ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి బి.చంద్రకుమార్ విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులకు ఏకాగ్రత అవసరమని, ఏకాగ్రతకు క్రీడలు ఎంతగానో దోహద పడతాయన్నారు. 1200 మంది విద్యార్థుల కవాతు, కుంగ్‌ఫూ పలువుర్ని ఆకట్టుకొన్నాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్కూల్ డైరక్టర్ పి.అరుణ బాగా శ్రమించారు.

మొల్లజయంతి

నెల్లూరు సాహిత్య సదస్సు నేతృత్వంలో 13తేది టౌన్‌హాల్ రీడింగ్ రూంలో మొల్ల జయంతి సభ జరిగింది. వక్త ఎబిఎం గరల్స్ హైస్కూల్ తెలుగుపండిట్ శ్రీమతి విజయలక్ష్మి మొల్ల రామాయణంపై ఆసక్తికరంగా మాట్లాడారు. ఆంధ్ర సాహితీలోకంలో కార్య ప్రబంధ రచనావైదుష్టం ప్రదర్శించిన మొల్ల అసాధారణ కీర్తి ఆర్జించుకొన్నది. విభీషణుడు రాముని పక్షాన చేరి లంకకు చేటు తెచ్చారని, సోదరుని హానికి సిద్ధపడినవాడని లోకంలో నింద ఏర్పడింది. కాని మొల్ల విభీషణునికి అపకీర్తి కల్గించిన రావణుని కడుపులోని సువర్ణ భాండం ప్రస్తావనే రాకుండా సుమంత్రుని నిర్దేశం ప్రకారం రాముడు బాణ ప్రయోగం చేసి రావణుని ప్రాణాలు తీసిన తీరు అద్భుతమన్నారు. వక్త సన్మానాంతరం సాహిత్య సదస్సు వ్యవస్థాపకాధ్యక్షులు గోసుకొండ వెంకట సుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

పెంచిన పన్నులు వ్యతిరేకించకండి

పెంచిన ఇంటి పన్నులకు వ్యతిరేకంగా రాజకీయ దృష్టితో ఆందోళనలు చేయడం మంచిదికాదని రాష్ట్ర సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం నెల్లూరులో విలేఖరులతో మాట్లాడుతూ పెంచిన పన్నులను రద్దు చేయాల్సిందిగా నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం చేయడం సమర్థనీయం కాదన్నారు. పట్టణంలో కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేయాల్సి వుందని, ఇందు కోసం ఆదాయ మార్గాలను అన్వేషించాల్సి వుందన్నారు. పన్నుల పెంపును నిరసిస్తూ సంతకాల సేకరణ వుద్యమం కూడా మంచిది కాదని చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. పన్నుల పెంపు ఎంత వరకు సమంజసమో అధికారులు, కౌన్సిల్ సభ్యులు కలిసి చర్చించుకోవాలని సూచించారు.

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పాగతోట సెంటర్, నెల్లూరు.

అభిమాన పత్రికతో అందుకోండి అద్భుతకానుక

జమీన్‌రైతు చందాదారులందరికీ నూతన సంవత్సర బహుమతి

జమీన్‌రైతు వారపత్రికకు ఇప్పటివరకు వున్న చందాదారులందరికీ, కొత్తగా చందాదారులుగా చేరే వారికి నూతన సంవత్సర కానుకగా ప్లాస్టిక్స్‌లో ప్రఖ్యాతిగాంచిన **అరిస్టో** కంపెనీవారి **సహేలీ జింబో** ట్రావెలింగ్ బాస్కెట్ రూ.120లు ఖరీదు చేసేది అందజేయబోతున్నాం.

2001 డిసెంబర్ 1 తేది నుంచి 2002 మార్చి 31 తేది లోపల చందాదారులుగా చేరే వారందరికీ ఈ కానుక అందుతుంది.

రూ.150ల చందాతో ఏడాదిపాటు జమీన్‌రైతు

రూ. 150/- =  + 

అదనంగా అంతే విలువకల్గిన అరిస్టో కంపెనీవారి సహేలీ జింబో ఉచితం

మీరు చేయవలసిందల్లా ...

- రూ.150లు చెల్లించి జమీన్‌రైతు చందాదారులుగా చేరండి.
- మీకు గాని, మీరు సూచించిన మీ స్నేహితులు, బంధువులకు కాని వారు దేశంలోని ఏ నగరంలో వున్నాసరే వారం వారం జమీన్‌రైతు సరఫరా జరుగుతుంది.
- అదనంగా రూ.120లు విలువ గల అరిస్టో కంపెనీవారి సహేలీ జింబో ట్రావెలింగ్ బాస్కెట్ కానుకగా అందజేయబడుతుంది! అంటే మీరుచెల్లించే చందామొత్తం మీకు తిరిగి వచ్చేస్తుందన్నమాట, పత్రిక ఉచితమని అర్థం!
- 1.12.2001 నుంచి 31.3.2002 మధ్య చందాదారులుగా చేరే కొత్తవారికి, రెన్యువల్ చేసుకొనే పాత చందాదారులకు కూడా కానుకలు అందజేయబడుతాయి.
- తమ బంధువులు, స్నేహితుల కోసం ఒకరు ఎన్ని చందాలైనా చెల్లించవచ్చు. వారందరికీ పత్రిక పంపుతాము. కానుకా అందజేస్తాం! ఇతర నగరాలు, రాష్ట్రాలలో వుండే వారికి పత్రిక పోస్ట్ ఖర్చులు కూడా మేమే భరిస్తాం!
- చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి, ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు. చెక్కుల ద్వారా చందా చెల్లించేవారు బ్యాంకు కమీషన్ రూ.40లు అదనంగా చెల్లించాలి.

సాహసోపేత వాస్తవ వారాచిత్రిక
జమీన్‌రైతు పత్రిక

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.